epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

నల్లగొండ

సోమవారం 21 ఆగస్టు 2017



16

దళితులపై దాడులను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు



నల్లగొండలో జరిగిన ఆత్మీయ సభలో మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు 16

ఒట్టిపోతున్న జీవధారలు



నీరు అడుగంటిన పానగల్ సమీపంలోని ఉదయసముద్రం

- ఉదయసముద్రంలో కేవలం 20 రోజులకు సరిపడా నీరు
- జి.యడవల్లి, మైలసముద్రంలో నిల్
- అయిటిపాములలో అంతంతమాత్రమే...
- పొంచి ఉన్న తాగునీటి ముప్పు
- వర్షకాలంలోనూ తప్పని తిప్పలు
- నీటి విడుదల కోసం ప్రభుత్వానికి కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ లేఖ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

వర్షాకాలంలోనూ తాగు నీటి తిప్పలు తప్పడం లేదు. ఎగువ రాష్ట్రాల నుంచి కృష్ణమ్మ వరద రాకపోవడంతో నాగార్జునసాగర్ ఒట్టిపోతోంది. ప్రస్తుతం సాగర్‌లో 115.78 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. దీంతో హైదరాబాద్ జంట నగరాలకు, నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇక ఉదయసముద్రం ప్రాజెక్టులో ప్రస్తుతం 20 రోజులకు సరిపడా నీరు మాత్రమే నిల్వ ఉంది. ఈ నీటిని నల్లగొండలోని 40 వార్డులతోపాటు రెండు జిల్లాల్లోని 650 గ్రామాలకు సరిపెట్టాల్సి ఉంది. తాగునీటిని సరఫరా చేసే జి.యడవల్లి, మైలసముద్రంలో సైతం నీరు అడుగంటింది. మూసీ కారణంగా అయిటిపాముల చెరువుకు నీరొచ్చినా అవి మురుకుగా ఉండటంతో తాగే పరిస్థితి లేదు.

2లో



వర్షా కాలంలోనూ తప్పని ఈ తిప్పలు...

గజిబిజీఎస్టీ



- వస్తు సేవ పన్నుల్లో గందరగోళం
- అర్థంకాని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు
- జీరో దందాకు అడ్డే లేదు...
- చెక్‌పోస్టుల ఎత్తివేతతో అక్రమార్కుల ఇష్టారాజ్యం
- లక్ష్యం చేరడంలో వాణిజ్య పన్నుల శాఖ మల్లగుల్లాలు

2

(నల్లగొండ)

కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన వస్తు సేవల పన్ను విధానం వాణిజ్య పన్నుల శాఖతోపాటు వ్యాపారవర్గాలను గందరగోళంలో పడేసింది. కేంద్రం విడుదల చేసిన మార్గదర్శకాలు అయోమయంగా ఉండటంతో వ్యాట్ ఆదాయాన్ని కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం, జీఎస్టీతో రాబడి కోల్పోయేలా ఉంది. ఉమ్మడి జిల్లాలో జూలై ముందు వరకు వ్యాట్‌తో ఏటా రూ.375 కోట్ల ఆదాయం సమకూరింది. కాగా, జీఎస్టీతో రూ.225 కోట్లు (60శాతం) మాత్రమే రాబడి రానున్నట్టు సమాచారం. ఇక రాష్ట్ర సరిహద్దుల్లోని మూడు వాణిజ్య చెక్ పోస్టులు ఎత్తివేయడంతో జీరో దందా జోరుగా సాగుతోంది. దీనిపై నిఘా కరువవడంతో అక్రమార్కులకు అడ్డులేకుండా పోయింది.

సమ్మతమా.. సమరమా?

- బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్ల భూసేకరణపై రేపు రాయిగిరిలో ప్రజాభిప్రాయ సేకరణ
- నిర్వాసితులకు అండగా.. ఉద్యమానికి విపక్షాల సన్నద్ధం

స్ప్రెడ్‌లో...

ఆధునిక గురుకులాలకు సర్వేల్ స్ఫూర్తి

డిప్యూటీ సీఎం కడియం 3

- కలెక్టర్ సైక్లింగ్




తైక్వాండో విద్యార్థులతో కలిసి సైకిల్‌పై మేకల అభినవ్ స్టేడియానికి వెళ్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ 16

జాతీయ రహదారిపై భారీ దారి దోపిడీ

డ్రైవర్‌ను చితకబాది 3

రూ. 4కోట్ల విలువైన సిగరెట్ల కార్టన్ల అపహరణ

ఒట్టిపోతున్న జీవధారలు


నీరు అడుగంటిన కనగల్ జి.యడవల్లి చెరువు

- ఉదయసముద్రంలో 20 రోజులకు సరిపడా నీరు
- జి.యడవల్లి, మైలసముద్రంలో నిల్
- అయిటిపాములలో అంతంతమాత్రమే...
- పొంచి ఉన్న తాగునీటి ముప్పు
- వర్షకాలంలోనూ తప్పని తిప్పలు
- నీటి విడుదల కోసం ప్రభుత్వానికి కలెక్టర్ లేఖ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)


వేసవి పోయి వర్షాకాలం వచ్చింది. ఈ కాలంలోనైనా తాగు నీటి తిప్పలు తప్పుతాయని అంతా భావించారు. మూడు నెలలైనా సమృద్ధిగా వర్షాలు లేవు. సాగు సంగతి అటుంచితే తాగు నీటి తిప్పలు ఎక్కువయ్యాయి. ఎగువ రాష్ట్రాల నుంచి కృష్ణమ్మ వరద రాకపోవడంతో నాగార్జునసాగర్ ఒట్టిపోతోంది. ప్రస్తుతం సాగర్‌లో 115.78 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. దీంతో హైదరాబాద్ జంట నగరాలకు, నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు నీటి కష్టాలు తప్పేలా లేవు. ఉదయ సముద్రం ప్రాజెక్టులో ప్రస్తుతం 20 రోజులకు సరిపడా నీరు మాత్రమే నిల్వ ఉంది. కొద్ది రోజుల ఒత్తిడి మేరకు సాగర్ నుంచి ఉదయ సముద్రానికి నీటి విడుదల చేశారు. 1.528 నీటి నిల్వల సామర్థ్యమున్న ఉదయ సముద్రంలో ప్రస్తుతం 0.94 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. ఈ నీటిని నల్లగొండలోని 40 వార్డులతోపాటు ఈ రెండు జిల్లాల్లోని 650 గ్రామాలకు విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే ఉదయసముద్రంలో నిల్వ తగ్గడంతో సరఫరా చేస్తున్న నీరు రంగుమారి బురదమయంగా ఉంటోంది. బురద కారణంగా పానగల్ ఫిల్టర్ బెడ్‌లో నీరు సరిగా శుద్ధి కావడం లేదు. దీంతో మురికి నీరే ప్రజలకు పంపిణీ చేస్తున్నారు.

తాగు నీటి చెరువుల్లో నీరు కరువు

ఉదయ సముద్రానికి కొద్ది రోజుల క్రితం నీటిని విడుదల చేయగా, అవి మరో 20 రోజుల వరకు మాత్రమే సరిపోనున్నాయి. అవి కూడా మురికిగా వస్తున్నాయి. ఏకేబీఆర్ నుంచి నేరుగా ఉదయసముద్రానికే నీరు విడుదల చేశారు. దారిలో ఉన్న మైలసముద్రం, జి.యడవల్లి రిజర్వాయర్లను విస్మరించారు. దీంతో యడవల్లి ప్రాజెక్టు పరిధిలోని చండూరు, కనగల్, గుర్రంపోడు మండలాల్లోని 75 గ్రామాలకు కృష్ణా జలాలు లేకుండా పోయాయి. మైలసముద్రంలో కొద్దిగా నీరున్నా అనుముల, నిడమనూరు, కనగల్ మండలాలకు విడుదల చేయలేని పరిస్థితి. మైలసముద్రంలో ఉన్న కొద్దిపాటి నీరును అడపాదడపా సరఫరా చేస్తున్నారు. ఉదయసముద్రం నుంచి అయిటిపాముల రిజర్వాయర్‌కు నీటి విడుదల లేకపోవడంతో కట్టంగూరు, నకిరేకల్, కేతేపల్లి మండలాల్లోని 40 గ్రామాల ప్రజలకు తాగునీరు సరఫరా కావడం లేదు. ప్రస్తుతం అయిటిపాముల రిజర్వాయర్‌కు మూసీ మురికి నీటితోపాటు ఇటీవల కురిసిన వర్షాలతో పొలాల నుంచి వచ్చిన వరద నీరు చేరింది. ఉన్న ఆ కొద్దిపాటి నీటితో భూగర్భ జలాలకు ఆసరాగా ఉన్నా ఉదయసముద్రం నుంచి నీటి విడుదల లేకపోవడంతో పలు గ్రామాల ప్రజలకు కృష్ణా జలాలు అందేలా లేవు.

● ప్రభుత్వానికి కలెక్టర్ లేఖ

ఉదయ సముద్రంలో నీటి నిల్వలు తగ్గిన విషయంపై ప్రభుత్వానికి కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ లేఖ రాశారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు 20 రోజులకు సరిపోతాయని ఆ లేఖలో పేర్కొన్నారు. 1.528 టీఎంసీల నీటికి 0.94 టీఎంసీల నీరు నిల్వ ఉన్న విషయాన్ని తెలిపారు. నల్లగొండ, యాదాద్రి జిల్లాలోని గ్రామాలతోపాటు పట్టణంలోని 40 వార్డులకు నీటి అవసరం ఉన్నందున త్వరితగతిన ఉదయ సముద్రానికి నీటిని విడుదల చేయాలని కోరారు. కలెక్టర్ లేఖపై ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉదయసముద్రానికి పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు నీరు విడుదల చేస్తే నాలుగైదు నెలల వరకు తాగు నీటి సమస్య ఉండదు.


Dr. Gaurav Uppal, IAS.
Collector & District Magistrate
NALGONDA - 508 001

Off : 08[illegible]
Resi : 08[illegible]
Fax Off : 08[illegible]
Resi : 08[illegible]

D.O.Lr.No.DB4/O&M/Water requirement/2017-1[illegible]

Dear Sir,

Sub: RWS &S Department, Nalgonda – Release of water through AMR SLBC to feed all M[illegible] up to Udayasamudram to mitigate drinking water problem due to scarcity in Nalgo[illegible] district – Regarding.

Ref:- 1. Lr. No.T1/O&M/water requirement/2017-18, Dt: 04.07.2017 of SE,RWS &S, Circ[illegible] Nalgonda.
2. Lr. No. E1/124/2017-18, Dt.01.07.2017 of Commissioner, Nalgonda Municipality
3. D.O.Lr.No.DB4/O&M/Water requirement/2017-18, Dated:07.07.2017.

కలెక్టర్ లేఖ

జంట నగరాలు, రెండు జిల్లాలకు...

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు 15 టీఎంసీలు తాగు నీటి కోసం విడుదల చేయాలని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు కొద్ది రోజుల క్రితం కృష్ణా ట్రిబ్యునల్ బోర్డుకు లేఖ రాశారు. అయితే బోర్డు నేటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఎగువనున్న ఆల్మట్టి, నారాయణపూర్‌లో జలకళ ఉండగా, దిగువన ఉన్న ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేకుండా పోయాయి. జూరాలకు ఎగువ నుంచి చుక్క నీరు రాకపోడంతో ఈ ప్రాజెక్టు నీటి విడుదలపై కూడా స్పష్టత లేదు. దీంతో శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం కోరినట్టు 15 టీఎంసీల నీరు విడుదలైతేనే హైదరాబాద్ జంట నగరాలతోపాటు నల్లగొండ, యాదాద్రి జిల్లాల ప్రజలకు తాగు నీటి కష్టాలు తప్పుతాయి.

గజిబిజీఎస్టీ



- వస్తు సేవ పన్నుల్లో గందరగోళం
- అర్థంకాని కేంద్ర మార్గదర్శకాలు
- జీరో దందాకు అడ్డే లేదు...
- చెక్‌పోస్టుల ఎత్తివేతతో అక్రమార్కుల ఇష్టారాజ్యం
- లక్ష్యం చేరడంలో వాణిజ్య పన్నుల శాఖ మల్లగుల్లాలు

(నల్లగొండ)

కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన వస్తు సేవల పన్నుతో ఆదాయం వచ్చే సంగతేమో గాని వాణిజ్య పన్నుల శాఖతోపాటు వ్యాపారవర్గాలు గందరగోళంలో పడ్డాయి. మార్గదర్శకాలు అయోమయంగా ఉండటంతో జీఎస్టీని అర్థం చేసుకునే పరిస్థితి లేదు. వ్యాట్ ఆదాయాన్ని కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం, జీఎస్టీతో పన్ను రాబట్టుకోలేని స్థితిలో పడిపోయింది. ఉమ్మడి జిల్లాలో జీఎస్టీతో పెద్దగా పన్నులు వచ్చే అవకాశాలు లేకపోగా ఆదాయం తగ్గనున్నట్లు సమాచారం. జూలైకి ముందుకు వరకు ఉమ్మడి జిల్లాల్లో వ్యాట్‌తో ఏటా రూ.375 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఆదాయం ఏటా 15 శాతం పెరుగుతూ వచ్చింది. జీఎస్టీతో రూ.225 కోట్లు (60 శాతం) మాత్రమే ప్రభుత్వానికి ఆదాయం రానున్నట్టు సమాచారం. జీఎస్టీలో ధాన్యంతో పాటు పప్పు ధాన్యాలపై 30 శాతం పన్ను తగ్గించడంతో ఉమ్మడి జిల్లా నుంచి రాబడికి గండి పడనుంది. ఉమ్మడి జిల్లాల్లో అత్యధికంగా వ్యవసాయాధారిత ఉత్పత్తుల ద్వారే పన్నులు వసూలయ్యేవి. దీనిపై పన్ను శాతం తగ్గించడంతో వాణిజ్య పన్నుల శాఖ ఆదాయానికి గండి పడింది. పత్తి జిన్నింగ్ మిల్లులు, సిమెంటు పరిశ్రమల వల్ల లాభాలు రానున్నాయి. అదే విధంగా ఆటోమొబైల్ రంగం నుంచి కూడా వాణిజ్య పన్నుల శాఖకు పన్నులు నిలిచిపోనున్నాయి. గతంలో హర్యానా రాష్ట్రం నుంచి జిల్లాకు వాహనాలు రాగా, వాటి విక్రయం ద్వారా ఆదాయం వచ్చేది. కానీ, జీఎస్టీలో ఉత్పత్తి అయిన దగ్గరే పన్ను వసూలు చేస్తుండటంతో ఆటోమొబైల్ రంగం నుంచి జిల్లాకు రాబడి వచ్చే అవకాశాలు లేవు.

చెక్‌పోస్టుల ఎత్తివేతతో ఢీలా...

ఉమ్మడి జిల్లాలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మూడు చెక్‌పోస్టులు ఉండేవి. కోదాడ, దామరచర్ల, నాగార్జునసాగర్‌లో వాణిజ్య పన్నుల శాఖ చెక్‌పోస్టులు ఉండగా, జీఎస్టీ అమలులోకి వచ్చాక ఈ మూడింటిని ఎత్తివేశారు. చెక్‌పోస్టులు ఎత్తివేయడంతో వ్యాపారులు తెచ్చే జీరో సరుకును తనిఖీ చేసేవారే కరువయ్యారు. ఏ వ్యాపారి ఎక్కడి నుంచి సరుకులు తెస్తున్నాడు, జీఎస్టీ లోబడే వ్యాపారం నిర్వహిస్తున్నాడా, పన్ను చెల్లించే సరుకులు కొనుగోలు చేశాడా అనేది తెలియని పరిస్థితి ఏర్పడింది. వివిధ రాష్ట్రాల నుంచి కంటైనర్లు, ప్రయాణికులను తరలించే ప్రైవేటు ట్రావెల్స్ వాహనాల ద్వారా ఇష్టారాజ్యంగా సరుకులు వస్తున్నాయి. ప్రైవేటు బస్సులకు అడుగు భాగంలో భారీగా సరుకులు తరలిస్తున్నారు. రాత్రిపూట అత్యధికంగా ఈ సరుకులు వస్తుండగా, తనిఖీలే కరువయ్యాయి. గతంలో వ్యాట్‌తోపాటు సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ ఉండగా, రాష్ట్రాల సరిహద్దుల్లో చెక్‌పోస్టుల్లో తనిఖీలు నిర్వహించేవారు. జూలై 1 నుంచి ఒకే దేశం ఒకే పన్ను పేరిట జీఎస్టీ అమల్లోకి రాగా, చెక్‌పోస్టులు ఎత్తివేశారు. నెలా ఇరవై రోజులుగా వాహనాలను తనిఖీ చేసే పరిస్థితి లేకుండా పోయింది. జీఎస్టీపై ప్రత్యేక నిఘా కూడా బృందాలు ఏర్పాటు కాలేదు. దీంతో వ్యాపారాలు అక్రమంగా సరుకులు రవాణా చేస్తున్నారు. ఇదిలా ఉండగా, వ్యాట్ సమంలో ఉమ్మడి జిల్లాలో వాణిజ్య పన్నుల శాఖ లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం సాధిస్తుండగా, ప్రస్తుతం ఎంత రాబడి వస్తుందనే దానిపై కూడా సంబంధిత శాఖకే స్పష్టత లేదు. కనీసం ఈ నెలాఖరులోగా ఏ మేరకు ఆదాయం వస్తుందనే దానిపై స్పష్టత వస్తుందో లేదోనని అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

జీరో దందాతో ఖజానాకు గండి

తొలుత వ్యాట్ నుంచి జీఎస్టీలోకి మారే క్రమంలో సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. ప్రస్తుతం మూడు రోజుల్లోనే జీఎస్టీలో రిజిష్టర్ అయ్యే ఆస్కారం ఏర్పడింది. కేంద్రం ఇచ్చిన ఆదేశాల మేరకు వ్యాట్ నుంచి వ్యాపారులు జీఎస్టీలోకి వచ్చారు. కానీ, చాలా మంది వ్యాపారులు అవగాహన లేక ఇప్పటి వరకు పన్ను కట్టేందుకు వెనుకాడుతున్నారు. దీంతో వాణ్యి పన్ను శాఖతోపాటు జీఎస్టీ సేవా కేంద్రం అవగాహన కల్పిస్తున్నా పరిస్థితి ఇంకా దారిలోకి లేదు. వ్యాట్‌తో కొద్దిగా పన్నులు చెల్లిస్తూ జీరో దందాకు అలవాటు పడిన బడా వ్యాపారులు ప్రస్తుతం తప్పించుకుంటున్నట్లు తెలిసింది. వారందరినీ జీఎస్టీలోకి తెచ్చేలా వాణిజ్య పన్నుల శాఖ త్వరలో స్ట్రీట్ సర్వే నిర్వహించడంతోపాటు, వ్యాపారం సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో దృష్టి సారించనుంది. అప్పటి వరకు ప్రస్తుత పరిస్థితులే కొనసాగే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

వ్యాపారుల్లో అయోమయం

జీఎస్టీతో చిన్న వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. కంప్యూటర్లపై అవగాహన లేకపోవడంతో వారు అదనంగా ఆపరేటర్‌ను నియమించుకోవాల్సి వస్తోంది. ప్రతినెల ఆన్‌లైన్‌లో సమాచారం పొందుపర్చాల్సి ఉంటుంది. దీంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్ద వ్యాపారులు గతంలో వ్యాట్‌లో 2 శాతం పన్ను చెల్లించేవారు. ప్రస్తుతం జీఎస్టీతో వారిపై భారం పడుతుండటంతో ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా గ్రానైట్, హోటళ్లు, సిమెంటు పరిశ్రమలు, వస్త్ర వ్యాపారాలపై భారం అధికంగా పడుతోందని యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గతంలో వ్యాట్‌లో ఉమ్మడి జిల్లాలో 13,377 మంది వ్యాపారులు పన్నులు చెల్లించారు. దీంతో ఏడాది క్రితం వరకు రూ.375 కోట్ల మేర ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. ప్రస్తుతం జీఎస్టీలోకి 8,685 మంది వ్యాపారులు మారారు. మరో 1100 మంది కొత్తగా చేరారని వాణిజ్య పన్నుల శాఖ పేర్కొంటోంది. అంటే మొత్తం మీద 9,785 మంది జీఎస్టీలోకి మారారు. ఈ విధంగా కూడా పన్నుల రూపేణా ప్రభుత్వానికి రాబడి తగ్గనుంది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.30 (అడుగులు)
(115.78 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 600 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 835 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 835 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 780.50 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 637.65 అడుగులు
ఇన్‌ఫ్లో : 405 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.65 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

మనస్తాపంతో వృద్ధురాలి ఆత్మహత్య

గుర్రంపోడు: ఆ తల్లికి ముగ్గురు కుమారులు. అందరూ కలిసి వన భోజనాలకు వెళ్లారు. అక్కడ ఆతల్లిని ఏ కుమారుడూ భోజనం చేయమని అడగలేదు. దీంతో మనస్తాపం చెందిన ఆమె ఇంట్లో క్రిమిసంహారక మందు తాగి బలవన్మరణం పొందిన విషాద ఘటన ఇది. గుర్రంపోడు మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన జింకల నర్సమ్మ (60)కు ముగ్గురు కుమారులు. నాలుగు రోజుల క్రితం ఈ కుటుంబం వన భోజనాలకు వెళ్లింది. అక్కడ తల్లి నర్సమ్మను భోజనం చేయమని ఏ కుమారుడూ అడగలేదు. అప్పటి నుంచి తీవ్ర మనస్తాపంతో ఉన్న ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పాఠశాల్లో ఇబ్బంది కలిగించిన నలుగురిపై కేసు నమోదు

కట్టంగూరు: మండలంలోని అయిటిపాముల గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని ప్రధాన గోడ దూకి ఈలలు వేసి ఇబ్బంది కలిగించిన నలుగురు యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కామిశెట్టి వెంకటేష్, కొత్త నరేష్, జక్కలి రాజు, నర్సింగ్ నవీన్‌లు ఈ నెల 18వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో అయిటిపాముల ఆశ్రమ పాఠశాల గోడ దూకి ఈలలు వేసి ఆటకం కలిగిస్తుండగా వాచ్‌మన్ ఆనందరావు, స్టడీ సూపర్‌వైజింగ్ టీచర్ అంజలీబాయి ఆ యువకులను పట్టుకునేందుకు ప్రయత్నించగా పారిపోయారు. ఆదివారం పాఠశాల సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ నలుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు కట్టంగూరు ఎస్ఐ రంజిత్‌కుమార్ తెలిపారు

నెమలిని చంపిన వ్యక్తిపై కేసు నమోదు

కొండమల్లేపల్లి: జాతీయ పక్షి నెమలిని వేటాడి చంపిన కొండమల్లేపల్లికి చెందిన బిజిలి లింగయ్యపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం తెల్లవారుజామున గాజీనగర్ గుట్టల్లో నెమలిని వేటాడిన లింగయ్య దానిని కొండమల్లేపల్లికి తీసుకువచ్చి దాని గొంతుకోసి మంటలో కాల్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నెమలి కళేబరాన్ని, లింగయ్యను అటవీ సిబ్బందికి అప్పగించారు. లింగయ్యపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసుకొని ఫారెస్ట్ అధికారు


నిందితుడని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

లకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. ఆదివారం కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో సీఐ శివరాంరెడ్డి ఈ వివరాలను వెల్లడించారు.

పర్యాటక కేంద్రంలో 'మత్తు'మజా

- సాగర్‌లో జోరుగా గంజాయి, గుడుంబా అమ్మకాలు
- ఎక్సైజ్ చెక్ పోస్టు లేకపోవడంమే కారణం
- పోలీసుల కళ్లు కప్పి ఆంధ్రా నుంచి గంజాయి రవాణా
- మత్తులో విద్యార్థులు

మిర్యాలగూడ: ప్రముఖ పర్యాటకకేంద్రమైన నాగార్జునసాగర్‌లో మత్తు మాజా కొనసాగుతోంది. యువత, విద్యార్థులు గంజాయి, మద్యానికి బానిసై మత్తులో చిత్తవుతున్నారు. సాగర్ ఆంధ్ర-తెలంగాణ సరిహద్దులో ఉండడంతో ఆంధ్రా ప్రాంతం నుంచి పోలీసుల కళ్లుగప్పి గంజాయి, గుడుంబా అక్రమంగా రవాణా అవుతున్నట్లు సమాచారం. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన సాగర్‌లో ఎక్సైజ్ చెక్‌పోస్టు లేకపోవడమే ఇవి నిరాటంకంగా సాగర్‌కు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కళాశాల విద్యార్థులు రాత్రి వేళల్లో బైపాస్ రోడ్లలో బీర్లు తాగుతూ మద్యం మత్తులో సిగరెట్లను పీలుస్తూ గోల చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సాగర్‌లో పేకాట ఆడతానిని ఆంధ్ర పాంత్రం నుంచి నిత్యం పలువురు వస్తున్నట్లు తెలిసింది. ఇక్కడి అతిథి గృహాల్లో డ్రగ్స్ కూడా అమ్ముతున్నారని స్థానికులు చెబుతున్నారు.

ఆంధ్రా నుంచి ఇలా..

ఆంధ్రాలోని మాచర్ల, గుంటూరు, కారంపూడి, వినుకొండ తదితర ప్రాంతాల నుంచి రాత్రి వేళల్లో కొందరు గంజాయి తీసుకువచ్చి సాగర్ కొత్త వంతెన వద్ద ఉన్న ముఠా సభ్యులకు ఇస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో గుడుంబాను పూర్తిగా నిషేధించడంతో ఆంధ్రా నుంచి గుడుంబాను ద్విచక్ర వాహనాలపై సాగర్‌కు వస్తోంది. ఇంత యథేచ్ఛగా గుడుంబా సాగర్‌కు రావడానికి ముఖ్య కారణం సరిహద్దు ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ చెక్ పోస్టు లేకపోవడమేనని స్థానికులు అంటున్నారు. చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తే మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టవచ్చని స్థానికులు అంటున్నారు. ఓ కళాశాల విద్యార్థులు రాత్రి వేళల్లో గుట్కాలు నములుతూ, బీర్లు, మద్యం తాగుతూ సానికంగా అవరోధాలు సృష్టిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సాగర్ పర్యాటక కేంద్రం కావడంతో పాటు, ప్రముఖ బౌద్ధ క్షేత్రమైనందున చైనా, భూటాన్, జపాన్, నేపాల్, టిబెట్ వంటి విదేశాల నుంచి నిత్యం బౌద్ధ భిక్షువులు, విదేశీ పర్యాటకులు సాగర్‌కు వస్తుంటారు. తలదించుకునే ఘటనలు జరగకముందే ఇటువంటి ప్రాముఖ్యం ఉన్న సాగర్ పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పోలీసులు నిఘా పెంచాల్సిన అవసరం ఉంది.

జాతీయ రహదారిపై భారీ దారి దోపిడీ

- డ్రైవర్‌ను చితకబాది రూ. 4కోట్ల పైగా విలువ గల సిగరెట్ల కార్టన్ల అపహరణ

చౌటుప్పల్ రూరల్: జాతీయరహదారిపై దుండగులు భారీ దారి దోపిడీకి పాల్పడ్డారు. కంటైనర్ లారీ డ్రైవర్‌ను చితకబాది రూ.4కోట్లకుపైగా విలువ గల సిగరెట్ ప్యాకెట్లను అపహరించారు. హైదరాబాద్‌లోని ముషీరబాద్ నుంచి ఐటీసీ కంపెనీ నుంచి కేఏ 002ఎబీ 1200 కంటైనర్ లారీలో 640 కార్టన్లతో శనివారం అర్ధరాత్రి బయలుదేరింది. హయత్‌నగర్ మండలం పెద్ద అంబర్‌పేట దాటగానే రెండు సుమోల్లో 20 మంది యువకులు లారీని అడ్డగించారు. డ్రైవర్‌ను చితకబాది లారీని హైజాక్ చేశారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద జాతీయ రహదారి పక్కన లారీని నిలిపి వేశారు. ఎలాంటి అనుమానం రాకుండ సిగరెట్ కార్టన్లను మరో లారీలోకి ఎక్కించారు. డ్రైవర్‌ను చితకబాది అక్కడే వదిలేశారు. కంటేనర్ లారీతో దుండగులు పరారయ్యారు. డ్రైవర్ అఖిలేష్ యాదవ్ మల్కాపురంలోని దాబాల వద్దకు చేరుకున్నాడు. జరిగిన విషయం దాబా యజమానులకు చెప్పగా దాబా యజమానులు చౌటుప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆదివారం డీసీపీ యాదగిరి, ఏసీపీ స్నేహితలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీంని రప్పించారు. ఈ కేసును హయత్‌నగర్ పోలీసులకు అప్పగించారు. నిందితులను పట్టుకోవడానికి పోలీసు బృందాలను రంగంలోకి దించారు.

ఆధునిక గురుకులాల ఏర్పాటుకు..

సర్వేల్ స్ఫూర్తి

- విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి
- సర్వేల్‌లో రూ.18.61 కోట్లతో పలు పనులకు శంకుస్థాపన


భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మంత్రులు, ఎంపీ

సంస్థాన్‌నారాయణపురం: దేశంలో నవో దయ, కేంద్రీయ విద్యాలయాలతోపాటు ఆధు నిక గురుకుల పాఠశాలల ఏర్పాటుకు సర్వేల్ గురుకుల విద్యాలయమే స్ఫూర్తిగా నిలు స్తుందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో రూ. 18.61 కోట్లతో నిర్మించతలపెట్టిన వివిధ భవన సముదాయాల నిర్మాణాలకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కడియం మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా సర్వేల్‌లో గురుకుల పాఠశాల ఏర్పాటయ్యిందని గుర్తుచేశారు. 50ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఈ పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక 520 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న కార్యక్రమాలతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలను వదిలి నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించిన శాంతినికేతన్ మాదిరిగా సర్వేల్ గురుకుల పాఠశాలను వినూత్నరీతిలో ఎడ్యు కేషన్ హబ్‌గా మార్చాలని కోరారు. తల్లి జన్మనిస్తే విద్యాలయం జీవితాన్ని ఇస్తుందని గుర్తు చేశారు. మునుగోడు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, గాదరి కిశోర్ మాట్లాడుతూ పాఠశాలలో సమ స్యల పరిష్కారానికి రూ.18కోట్ల పైచిలుకుతో అభివృద్ధి పనులు చేపట్టడం శుభ సూచకమ న్నారు. కార్యక్రమంలో గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్, సూర్యాపేట కలెక్టర్, సర్వేల్ పూర్వ విద్యార్థి సురేంద్ర మోహన్, ఆర్డీవో ఎస్.సూరజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శక్తిగా ఎదుగుతున్న గ్రామ భారతి: పేరాల

మర్రిగూడ: గ్రామాల సమగ్ర వికాసం కోసం పేదరికాన్ని నిర్మూలించేందుకు గ్రామభారతి సంస్థ ఒక శక్తిగా ఎదుగుతోందని నెహ్రూ యువకేంద్ర జాతీయ ప్రధానకార్యదర్శి (న్యూఢిల్లీ) పేరాల చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉన్న గ్రామభారతి వార్షికోత్సవం సందర్భంగా గ్రామ గౌరవ సభ ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. అంతకుముందు గ్రామభారతి ఆధ్వర్యంలో ఊరేగింపుగా తరలివెళ్ళి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, ఆదర్శవంతమైన సమాజం నిర్మాణం కోసం గ్రామభారతి దేశానికి పట్టుకొమ్మగా అవుతుందన్నారు. పేదరికం నిర్మూలన చేయడానికి, చైతన్యపరచడం ఈ గ్రామభారతి ప్రత్యేకత అన్నారు. అందుకుగాను అనేక మంది దాతలు ముందుకు వచ్చి గాంధీజీ కలలుకన్న భారతాన్ని నిర్మాణం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డు విశ్రాంతి అధికారి మోహ నయ్య, సుదిని సాంబర్తిరెడ్డి, జగత్‌రెడ్డి, పాల్వాయి సత్యనారాయణరెడ్డి, పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చంద్రశేఖర్ , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

పానగల్లులో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

నల్లగొండ: పట్టణ సమీపంలోని పానగల్లులో బోనాల పండుగ సందర్భంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో పలువురికి గాయాలయ్యాయి. పీఏసీఎస్ చైర్మన్ బొంత వెంకటయ్యతోపాటు బొంత ఎల్లయ్యకు, ఓర్సు కల్యాణ్, ఓర్సు కృష్ణయ్యల మధ్య గొడవ జరగగా పలువురికి గాయాలయ్యాయి. ఘర్షణకు దిగిన ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ ఎస్ఐ వీడీఆర్ఎల్ ప్రసాద్ తెలిపారు. శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలం : టీడీపీ

చండూరు: ఉద్యోగాల కల్పనలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ జిల్లా కార్యనిర్వాహణ కారదర్శి బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు, యువకుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం వారి అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. నేడు నిరుద్యోగులు ఉద్యోగాలకోసం ఉద్యమాలు చేస్తుంటే సీఎం కేసీఆర్ పోలీసులతో లాఠీఛార్జీ చేయిస్తున్నారని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ సభ్యులు ఏమి సాధించారని జీతభత్యాలను పెంచారో స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కట్ట భిక్షం, ఉపాధ్యక్షుడు ఎర్రజెల్ల లింగయ్య, బొమ్మరబోయిన సైదులు, పాల్గొన్నారు.

వేధిస్తోన్న సమస్యలు

● మండలంకోసం 314 రోజులుగా ఆందోళన ● ప్రజలపై ఫార్మా కంపెనీ ఏర్పాటు గుదిబండ

చండూరు: గట్టుప్పల ప్రజలను రెండు సమస్యలు వేధిస్తున్నాయి. ఈ ఆకాంక్ష గత 30 సంవత్సరాలుగా నెరవేరడంలేదు. దసరా రోజున గట్టుప్పల మండలం కావాల్సి ఉండగా చివరి నిమిషంలో అది ఆగి పోవడంతో నాటినుంచి నేటివరకు గట్టుప్పల ప్రజలతోపాటు గట్టుప్పలను మండలంగా కోరుకునే గ్రామస్థులతో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం కనపడటంలేదు. నిరసనలు 314 రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా గట్టుప్పల గ్రామపరిధిలో ప్రభుత్వం ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అనుమతిచ్చింది. మొదట కేవలం ప్యాకింగ్‌కోసం అట్టాల తయారీ అని నమ్మబలికి దానిని ఫార్మసీ కంపెనీగా యాజమాన్యం మలచడంతో గ్రామస్థులు దానిని వ్యతిరేకించారు. దీనికోసం కూడా గత రెండు నెలలుగా అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. ఫార్మసీ కంపెనీ ఏర్పాటైతే ఇక్కడి నీరు, వాతావరణం పూర్తిగా కలుషితమవుతుందని గ్రహించి గ్రామస్థులు ఉద్యమాన్ని ఉధృతం చేశారు. మండల ఉద్యమం మొదట తీవ్రంగా ఉన్నప్పటికీ గ్రామస్తులపై పెట్టిన కేసులు ఇతర కారణాలవల్ల మండల ఉద్యమం సన్నగిల్లిందనవచ్చు. ఆ తర్వాత మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలు మండల ఉద్యమానికి ఊపిర పోశాయనవచ్చు. మండలం గురించి తీవ్రంగా కృషి చేస్తున్న తరుణంలోనే గట్టుప్పల ప్రజలపైన ఫార్మసీ కంపెనీ ఏర్పాటు గుదిబండలా మారింది. దాంతో ఈ రెండు సమస్యలతో గ్రామస్థులు సతమత మౌతున్నారు. ఈ రెండు సమస్యలను అధిగమించి గట్టుప్పలను మండలంగా చూడాలని, ఫార్మసీ కంపెనీ అనుమతి రద్దు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

మండల ఆనవాలుగా నిలిచిన పోలీస్ స్టేషన్





ఫార్మా కంపెనీ ఏర్పాటు నిరసిస్తూ ఆందోళన (ఫైల్)

గ్రామాలన్నీ కలుషితం



గట్టుప్పలలో ఫార్మా కంపెనీ ఏర్పాటు అనేది నిబంధనలకు విరుద్ధం. చుట్టూ 10 గ్రామాల వరకు ఉన్నాయి. దాంతోపాటు చెరువు, కుంటలు కూడా ఉన్నాయి. ఫార్మసీ కంపెనీ ఏర్పాటు చేస్తే వాతావరణంతో పాటు నీరు కలుషితమవుతుంది.

ఇడెం కైలాసం, గట్టుప్పల

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మర్రిగూడ: బీజేపీ కార్యకర్తలు బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి సైనికుల్లా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు తేరాల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాస అమరేందర్‌రెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్, సుభాష్‌రెడ్డి, మునగాల వెంకట్‌రెడ్డి, గోపాల్, లింగయ్య, సైదులు పాల్గొన్నారు.



చంద్రశేఖర్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి ఉత్సవాలు

చండూరు: రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పట్టణనేత పున్న ధర్మేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా టెలీ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు పన్నాల లింగయ్య యాదవ్, రావిరాల నగేష్, భీమనపల్లి శేఖర్, మంచుకొండ సంజయ్, కర్నాటి లక్ష్మయ్య, శంకర్, మల్లేష్ పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

'తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయం'

మర్రిగూడ: రాష్ట్రంలో 2019లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని టీడీపీ జిల్లా ప్రచారకార్యదర్శి దోమల వెంకటయ్య అన్నారు. ఆదివారం మండలంలోని భీమనపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలను రాజకీయంగా చైతన్యపరిచింది టీడీపీ ప్రభుత్వమే అన్నారు. సమావేశంలో ఎండి. షర్ఫుద్దిన్, నర్సింహ, కృష్ణ పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

చండూరు: గట్టుప్పలను మండలంగా ప్రకటించి సమస్యను ప్రకటించాలని చిల్లాపురం గ్రామస్థులు చెందిన మందడి అమరేందర్‌రెడ్డి, బొడ్డు అబ్బయ్య అన్నారు. గట్టుప్పల మండలంకోసం ఆదివారం చేపట్టిన 314వ రోజు నిరసన కార్యక్రమంలో గ్రామస్థులతో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను విస్మరించిన ప్రజా ప్రతినిధులకు ప్రజలు సరైన సమయంలో సమాధానం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో పోరెడ్డి ముత్తారెడ్డి, మోదుగు బాల్‌రెడ్డి, బీపీఎల్ గౌడ్, చురుపల్లి సత్తయ్య, సత్తయ్య, యాదయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘనస్వాగతం

మునుగోడు: ఎమ్మెల్సీ కర్నెప్రభాకర్ పదవి చేపట్టి మూడేళ్లయిన సందర్భంగా కర్నె యువసేన ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారోజు కుమారస్వామి తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడెంనుంచి చెర్వుగట్టు వరకు రెండు రోజుల క్రితం ప్రారంభమైన ఈ పాదయాత్ర ఆదివారం మునుగోడుకు చేరింది. ఈ పాదయాత్రకు స్థానిక టీఆర్ఎస్ సీనియర్‌నేత గుర్రాల పరమేశ్ ఘన స్వాగతంపలికారు. ఇక్కడనుంచి చెర్వుగట్టుకు తమ పాదయాత్ర కొనసాగుతుందని, అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ పాదయాత్రను ముగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అందోజు శివకుమార్, కంభాలపల్లి శంకర్, ఎం.సురేష్, పి. మధు, వెంకటరమణలు పాదయాత్రలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు

నాంపల్లి: మండలంలోని సాక్షర భారత్ కేంద్రాల్లో అభ్యర్థులకు ఆదివారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 21కేంద్రాల్లో 210మంది వయోజనులు పరీక్షలు రాయాల్సి ఉండగా 160 మంది పరీక్షలకు హాజరైనట్లు మండల కోఆర్డినేటర్ భూతం రమణ తెలిపారు. గ్రామాల్లోని సాక్షర భారత్‌కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలను సాక్షరభారత్ జిల్లా సూపర్‌వైజర్ సందీప్‌కుమార్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కోఆర్డినేటర్లు బి.పద్మ, జి.విజయ్‌కుమార్, మోహన్, దేవేందర్, రమణమ్మ పాల్గొన్నారు.



చిట్టెంపహాడులో పరీక్ష రాస్తున్న అభ్యాసకులు

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

మర్రిగూడ: మండలంలోని చర్లగూడ పాతగ్రామంలో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఆంజనేయస్వామి విగ్రహాన్ని తొలగించి గుప్త నిధులకోసం తవ్వకాలు జరిపారు. అయితే గ్రామప్రజలు తిరిగి అదేస్థానంలో ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి నూతనంగా విగ్రహ ప్రతిష్ఠ చేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఘనంగా బోనాల పండుగ

చండూరు: మండలంలోని పుల్లెంల, కొండాపురం, శిర్దపల్లి గ్రామాల్లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంకరించిన బోనాలను ఊరేగింపు తీసుకెళ్లి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో పుల్లెంల సర్పంచ్ పాలకూరి సత్తయ్య, ఎంపీటీసీ వడ్డెగోని అనితా రాఘవేంద్ర, బొడ్డు వెంకన్న, గండు కేశవులు, బోయపల్లి శంకరయ్య, పాలకూరి నాగరాజు, చెరుకు రాజు, పాలకూరి శ్రీను, నకిరేకంటి లింగస్వామిగౌడ్, మొగుదాల అంజయ్య, బరిగెల వెంకయ్య, బరిగెల ఉమా శ్రీనివాసులు, గడ్డం మల్లయ్య, ఇరిగి రామలింగయ్య పాల్గొన్నారు.



పుల్లెంలలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

నల్లగొండ క్రైం : 9542011744
నల్లగొండ టౌన్ : 9441848394
నల్లగొండ అర్బన్ : 9948264839
నల్లగొండ రూరల్ : 9948131477
నల్లగొండ కల్చరల్ : 9989561808
స్టాఫ్ ఫొటోగ్రాఫర్ : 9885651126
రామగిరి : 9848981518

దేశ దిశను మార్చిన రాజీవ్‌గాంధీ

నల్లగొండ టౌన్: దేశాన్ని ఆధునిక టెక్నాలజీలోకి తీసుకెళ్లి దేశ దిశను మార్చిన మనత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీదేనని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పున్న కైలాస్ నేత అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ అతిథిగృహంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రపంచ శాంతి కోసం పాటుపడిన నాయకుడని కొనియాడారు. 18 ఏళ్ల యువతకు ఓటు హక్కును ప్రసాదించిన ఆదర్శ రాజకీయవాది అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఛైర్మన్ పెరిక వెంకటేశ్వర్లు, నాయకులు నాయకుడు తరి ధర్మయ్య, చర్లపల్లి గౌతమ్, చింతపల్లి బాలకృష్ణ, చిరుమర్తి శ్రీను, కె.రోహిత్, నాగార్జున, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతిని పానగల్‌లోని చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు చాపల యాదయ్య మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ దేశంలో సుస్థిరత సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ పానగల్ వార్డు అధ్యక్షుడు గూడ శివకుమార్, చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ నిర్వాహకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న కైలాస్‌నేత, వెంకటేశ్వర్లు


కుశలయ్యకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

వైభవంగా షష్టిపూర్తి మహోత్సవం

నల్లగొండ కల్చరల్: జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని కుశలయ్య-సక్కుబాయమ్మల సహస్ర చంద్రదర్శన మహోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించిన వివాహ షష్టిపూర్తి మహోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలో దంపతులను 20వేల రూపాయి కాయిన్లతో తులాభారం నిర్వహించారు. ఆ రూపాయలను పానగల్‌లోని చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌కు విరాళంగా అందజేశారు. అనంతరం యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానానికి చెందిన అర్చక బృందం ఈ దంపతులకు మంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనాలు అందించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, బంధువులు విచ్చేసి దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో అటవీశాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యుడు కె.రాములు, 'ఆంధ్రజ్యోతి' బ్రాంచ్ మేనేజర్ మస్తాన్‌బాబు దంపతులు, కుటుంబ సభ్యులు జగిని వెంకన్న, శ్రీనివాస్, యుగంధర్, 12వ బెటాలియన్ కమాండెంట్, ఇతర అధికారులు దంపతులను ఆశీర్వదించారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా సైదులు


సైదులు

కనగల్: మండలంలోని బుడమర్లపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నేత చెదురుపల్లి సైదులుగౌడ్ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి నియమాక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సైదులుగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సైదులు ఎన్నికపై ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరందాసు కనకయ్య, బెజవాడ నందగౌడ్, యాకాలపు కొండల్, నకిరేకంటి శంకర్‌గౌడ్ తదితర నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

భూతంగా మారిన సీపీఎస్ విధానం

గొల్లగూడ: సీపీఎస్ పింఛన్ విధానం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాలిట భూతంగా మారిందని, ఈ విధానంతో ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు అలుగుపల్లి పాపిరెడ్డి ఆవేదన చెందారు. ఆదివారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన టీపీయూఎస్ జిల్లా కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ పింఛన్ విధానం అంశంపై సెప్టెంబర్ 1వ తేదీన ఆందోళన కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు. పోరాటానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఐరుగు శ్రీరాములు, నాయకులు నంద్యాల నర్సిరెడ్డి, పులిమామిడి దామోదర్‌రెడ్డి, టి.దామోదర్, విజయ్‌కుమార్, చక్రధర్, వెంకయ్య, సైదులు పాల్గొన్నారు.

అధ్యయన యాత్రకు వెళ్లిన రైతులు

నల్లగొండ: మహారాష్ట్రలో తోటల పెంపకంలో తీసుకుంటున్న విధి విధానాలను అధ్యయనం చేసేందుకు జిల్లా నుంచి 35 మంది రైతులు ఆదివారం బయల్దేరి వెళ్లారు. ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు పర్యటించి తోటలను పరిశీలించనున్నారు. తోటల పెంపకం కోసం అక్కడి రైతులు, శాస్త్రవేత్తలు తీసుకుంటున్న చర్యల గురించి జిల్లాకు చెందిన రైతులకు వివరించనున్నారు. రైతులతో పాటు పలువురు అధికారులు మహారాష్ట్రకు వెళ్లారు.

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలి


మట్టి విగ్రహాలను అందజేస్తున్న శ్రీనివాస్

● ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్

నల్లగొండ కల్చరల్: పర్యావరణాన్ని కాపాడటానికి మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నిమజ్జనం చేయాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక బీట్ మార్కెట్‌లోని శ్రీరామకోటి స్తూప దేవాలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మట్టివినాయక ప్రతిమలను నెలకొల్పటం, నీటిలో నిమజ్జనం చేయటం వల్ల గాలి, నీటి కాలుష్యం ఉండదన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం 24వ తేదీ వరకు సాగుతుందని తెలిపారు. అంతకు ముందే వాసవీ మాత అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు మట్టి విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి.రాము, మహిళా అధ్యక్షురాలు మేఘమాల, ఉపాధ్యక్షుడు కోటగిరి దైవాదీనం, నాయకులు ఎల్‌వీ కుమార్, పారేపల్లి శ్రీను, పబ్బా చంద్రశేఖర్, కోటగిరి రమ్యశాంతి, ధనలక్ష్మి, బండారు వెంకటేశ్వర్లు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో ముగిసిన శ్రావణమాస పూజలు

కనగల్: మండలంలోని దర్వేశిపురం గ్రామ స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. శ్రావణమాసం చివరిరోజు కావటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుంకుమ, అభిషేక పూజలను చేశారు. పుట్టలో పాలుపోసి నాగపడిగలకు మొక్కుకున్నారు, కోరికలు కోరుతూ ముడుపులు కట్టారు. శివుని విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. ఆలయంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గణేష్‌గౌడ్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన బోనాలు... గ్రామాల్లో వన భోజనాలు

మండలంలోని రేగట్టె గ్రామంలో ఆదివారం శ్రావణమాస బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో బోనాలను ఎత్తుకుని గ్రామ శివారులోని ముత్యాలయ్య ఆలయం వద్దకు వెళ్లి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. పాడిపంటలను ప్రసాదించి గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఎస్ లింగోటం, పొనుగోడు గ్రామంలో వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు అనితాసంజీవ, లింగయ్యగౌడ్, క్షేత్రయ్య, ఉపసర్పంచులు పిచ్చయ్య, కాశయ్య నాయకులు చింతకింది శంకరయ్య, మండలి శంకర్, ఎర్రోల సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


కుంకుమార్చన పూజలో పాల్గొన్న భక్తులు

ఎన్ఐవోఎస్ పరీక్షకు 175 మంది హాజరు

కనగల్: మండలంలోని వివిధ గ్రామాల నిరంతర విద్యా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షకు 175 మంది వయోజన అభ్యాసకులు హాజరయ్యారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరగగా, జీ ఎడవల్లి గ్రామంలోని నిరంతర విద్యాకేంద్రంలో 45మంది పరీక్షలు రాశారు. పర్వతగిరి, దర్వేశిపురం, జీచెన్నారం, శాబ్దులాపురం గ్రామాల్లోని నిరంతర విద్యా కేంద్రాల వీసీవోలు పరీక్షలు నిర్వహించలేదని మండల వీసీవో వల్కి వెంకటేశం తెలిపారు. సదరు వీసీవోలపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్‌గౌడ్, సాక్షరభారత్ డివిజన్ సూపర్‌వైజర్ సందీప్‌కుమార్, యువజన సంఘం సభ్యులు స్వామి, శ్రీను, ముత్యం, వీసీవోలు పాల్గొన్నారు.

జనవాక్యం...



మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

గణేష్ ఉత్సవ కమిటీ సంఘటన కార్యదర్శి, కౌన్సిలర్ నాగేశ్వర్‌రావు

వినాయక చవితి పండుగ నేపథ్యంలో మట్టితో తయారు చేసిన విగ్రహాలనే ప్రతిష్ఠింపజేసుకొని పూజించాలి. మట్టి విగ్రహాలను పూజించడం అనాదికాలంగా ఉన్న సంప్రదాయం. ప్రస్తుతం పీవోపీ విగ్రహాలను ప్రతిష్ఠించి నీటిలో నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణ కలుషితమవుతుంది. మట్టితో తయారు చేసిన విగ్రహాలతో పుణ్యంతో పాటు పర్యావరణాన్ని కాపాడిన వారమవుతాం. ● రామగిరి

నీటి సమాచారం

ఉదయం: హైదరాబాద్ రోడ్డు, సూర్యనగర్ కాలనీ, ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ, విద్యుత్ కాలనీ, వీటీ కాలనీ, ఎన్టీఆర్‌కాలనీ, మాన్యంచల్క, హైదర్ ఖాన్ గూడ, ఆనందనగర్, మారుతినగర్, చైతన్యపురి కాలనీ, శాస్త్రినగర్, కనకదుర్గ కాలనీ, నీలగిరి కాలనీ, రెడ్డి కాలనీ, రాక్‌హిల్స్‌కాలనీ.

సాయంత్రం: రామగిరి, బోయవాడ, విద్యుత్ నగర్, ఆండాళ్‌వీధి, శ్రీనివాస కాలనీ, గొల్లగూడ, మునిసిపల్ క్వార్టర్స్, గ్రీన్‌ల్యాండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, శ్రీరాంనగర్, సిద్ధార్థ కాలనీ, రహమాన్ బాగ్, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 40, సొరకాయ 40, బెండకాయ 40, దొండకాయ 30, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 60, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 40, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 25.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684), ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. 08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

నటరాజ్- జయ జానకి నాయక
తిరుమల- ఫిదా
వెంకటేశ్వర- లై
వీవీఎన్- నేనే రాజు నేనే మంత్రి
(రామగిరి)

ఆంధ్రజ్యోతి * నాగార్జునసాగర్ 4
jyothimiryalguda
@gmail.com
నల్లగొండ ● సోమవారం 21 ఆగస్టు 2017
తిరుమలగిరి | హాలియా | నిడమనూరు | త్రిపురారం | పెద్దవూర | గుర్రంపోడు | నాగార్జునసాగర్

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్ష

నిడమనూరు: మండలంలోని సాక్షర భారత్ అభ్యాసకులకు ఆదివారం ఎన్ఐవోఎస్(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్స్) పరీక్ష నిర్వహించారు. మండలంలోని 23గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన పరీక్షకు 179మంది అభ్యాసకులు హాజరు కాగా 21మంది గైర్హాజరయ్యారు. సాక్షర భారత్ మిర్యాలగూడ డివిజన్ సూపర్‌వైజర్ అనిల్‌కుమార్, ఎంఈవో బత్తిని రామలింగయ్య మండల పరిధిలోని ఊటుకూరు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో వీసీవోలు జానయ్య, శోభ తదితరులు ఉన్నారు.



ఊపందుకున్న వరి సాగు

సాగులో ఉన్న వరి

జలకళసంతరించుకున్న ఊర చెరువు

- జలకళసంతరించుకున్న చెరువు
- నిండుకుండలను తలపిస్తున్న బావులు

త్రిపురారం: మండల కేంద్రంలోని ఊర చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నిండి జలకళసంతరించుకుంది. దీంతో భూగర్భ జలాలు పెరిగి గ్రామంలోని బోరు బావుల్లో నీరు గణనీయంగా పెరిగింది. బావుల్లో నీరు చేయికి అందే విధంగా ఉండి నిండు కుండలను తలపిస్తున్నాయి. దీంతో రైతులు పంటల సాగులో నిమగ్నమయ్యారు. ఈ చెరువు కింద సుమారు వెయ్యి ఎకరాల్లో వరి నాట్లు వేశారు. త్రిపురారం చెరువు ఏళ్ల తరబడికి మరమ్మతులు చేయకపోవడంతో వర్షం నీరు వృథాగా పోయేది. గతేడాది మిషన్ కాకతీయ పథకంలో భాగంగా పూడిక తీత, అలుగు నిర్మాణం చేపట్టడంతో చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. వేసవి వచ్చినా నీరు తగ్గకుండా నిల్వ ఉంటుంది. చెరువు చుట్టు ఉన్న పంట పొలాలకు గతంలో సాగర్ కాల్వలు ఉండేవి. దశాబ్ద కాలంగా ప్రకృతి అనుకూలంగా లేక పోవడంతో నీటి లభ్యత కష్టమయింది. కాల్వ నీటి కోసం ఎదురు చూడకుండా ఈ ప్రాంత రైతులు బోరు బావులను ఆధారంగా చేసుకుని పంటలు సాగు చేస్తున్నారు.



నిండు కుండను తలపిస్తున్న బావి

రెండు పంటలు పండిస్తున్నాం..



వర్షాలు పడినపుడు చెరువు నిండి బోరు బావుల్లో పుష్కలంగా నీళ్లు ఉంటున్నాయి. కాల్వతో సంబంధం లేకుండా ప్రతి ఏటా రెండు పంటలు సాగు చేసుకుంటున్నాం.

-జలాలుద్దీన్, యువ రైతు

ఇంటర్వ్యూ



డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

- ఆరీఫ్, ఎస్ఐ

ఆంధ్రజ్యోతి: వినాయక చవితికి డీజే అనుమతి ఇస్తున్నారా?

ఎస్ఐ: డీజేలకు ఎలాంటి అనుమతులు లేవు. ఎవరైనా నిబంధనలే అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే డీజే నిర్వాహకులను బైండోవర్ చేశాం. మైక్ ఏర్పాటుకు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలి. రాత్రి 9గంటల తరువాత వాటిని వినియోగించరాదు.

ఆంధ్రజ్యోతి: మండపాల ఏర్పాటుకు ఎలాంటి సూచనలు చేస్తున్నారు?

ఎస్ఐ: గ్రామాల్లోని శాంతి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశాం. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు పూర్తి వివరాలు తెలియజేయాలి. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా 24గంటలు మండపం వద్ద నిర్వాహకులు ఉండాలి.

ఆంధ్రజ్యోతి: శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఎస్ఐ: వినాయక మండపాలు ఏర్పాటు చేసిన గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. రాత్రి పూట గస్తీ నిర్వహిస్తాం. నిబంధనలు అతి క్రమించి శాంతి భద్రతలు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

● త్రిపురారం

మృతుడి కుటుంబానికి రూ.11లక్షల చెక్ అందజేత



చెక్ అందజేస్తున్న జన్‌కో ఎస్ఈ, పోస్టల్ సిబ్బంది

నాగార్జునసాగర్: ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ కుటుంబానికి శనివారం నర్సారావుపేట పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు రూ.11లక్షల 16 వేల ఇన్సూరెన్సు చెక్‌ను సాగర్ జన్‌కో కార్యాలయంలో అందజేశారు. ఈ ఏడాది జనవరి 2వ తేదిన సాగర్ హిల్‌కాలనీ ద య్యాలగండి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ అనెపర్తి మరియదాసు మృతి చెందాడు. ఈ కార్యక్రమంలో జన్‌కో ఎస్ఈ రాజనర్సయ్య, ఆర్ఐ కృష్ణయ్య, ఎస్ఐ నర్సిరెడ్డి, ఏఎస్ఐ యాదయ్య, వెంకటేశ్వర్లు, పసియోద్దీన్, పోస్టు మాస్టర్ ప్రసన్నాంజనే యులు, లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

రాచకాల్వతో భూగర్భ జలాల పెంపు: నోముల

హాలియా: ఇబ్రహీంపేట చెక్ డ్యాం ఏర్పాటు చేసి రాచ కాల్వ పూర్తి చేస్తే 20 గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగు తాయని టీఆర్ఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహాయ్య అన్నారు. ఆదివారం రాచ కాల్వ పనులను పరిశీలించి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాకతీయ కాలంలో నిర్మించిన రాచకాల్వను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించగా ఇబ్రహీంపేట చెక్ డ్యాం ద్వారా రాచకాల్వ పేరూరు వరకు పనులకు అనుమతులు ఇచ్చారన్నారు. దీంతో 4, 5గ్రామా లకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతుందని మరో 20 గ్రామాలకు భూగర్భ జలాలు సంవృద్ధిగా పెంపొందుతా యన్నారు. ఈ నెల 24న రాచకాల్వ పనులను మంత్రి జగ దీశ్వర్‌రెడ్డి పరిశీలించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ డీసీసీబీ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, టీఆర్ఎ స్ మండల అధ్యక్షుడు ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, నాయ కులు మలిగిరెడ్డి లింగారెడ్డి, చవ్వా బ్రహ్మానందరెడ్డి, కర్ల బ్రహ్మానందరెడ్డి, ఎల్లారెడ్డి, గౌస్, జవహర్, రవి, సురభి రాంబాబు, మట్టారెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేయాలి

టీమాస్ ఫోరం రాష్ట్ర నాయకుడు లెల్లెల బాలకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణ

నిడమనూరు: రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాలు ఐక్యంగా పని చేయాలని టీమాస్ ఫోరం రాష్ట్ర నాయకుడు లెల్లెల బాలకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వెంకటరమణ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి కోసం సంఘటితంగా పోరాటం చేయాలని సూచించారు. బలహీన వర్గాల చైతన్యం కోసం ఏర్పాటు చేస్తున్న ఐక్య వేదికలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కొండేటి శ్రీను, పొదిల శ్రీనివాస్, బక్కతట్ల శ్రీనివాసు, బొల్లం రవి, కోమటి వెంకన్న, పిల్లి రాజుయాదవ్, శ్రీనివాస్, మధు, రమేష్, ఉదయ్, రాంబాబు, తిరుపతయ్య, జాషువా పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

నాగార్జునసాగర్: ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా సాగర్ హిల్‌కాలనీలో ఉన్న అనరాధ శరణాలయంలో శనివారం విద్యార్థులకు ఫోటోగ్రాఫర్ల సంఘం తరుపున ఎస్ఐ గౌరునాయుడు నోటుపుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫ ర్లు, కనకరాజు, లక్ష్మణ్, శంకర్‌రావు, మూర్తి, నర్సింహ, సురేష్, స్వతంత్ర, అనిల్‌కుమార్, రమేస్, నరేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

'కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిలిచిన సీసీ రోడ్డు పనులు'

నాగార్జునసాగర్: సాగర్ హిల్‌కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిలిచిపోయిందని సీపీఐ, కేవీపీఎస్ నాయకులు దొంతాల నాగార్జున, గురువయ్యలు ఆరోపించారు. ఆదివారం వారు కాలనీని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ సీసీ నిర్మాణం కోరకు వాటర్ ట్యాంకును తొలగించి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టలేదన్నారు. వాటర్ ట్యాంకు శిథిలాలను దారికి అడ్డంగా వదిలేశారన్నారు. సమస్యలను వెంటనే అధికారులు పరిష్క రించకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో శ్రీనివాస్, సతీష్‌కుమార్, తిరుపతమ్మ, రాధ, ఆదిలక్ష్మి, సునీత, విజయ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

వేతనం గోరంత..భారం కొండంత

సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు సైదయ్య

హాలియా: మధ్యాహ్న భోజన కార్మికులు గోరంతా వేత నంతో కొండంతా భారంగా ఏజెన్సీ నిర్వహిస్తున్నారని వెంటనే వీరికి కనీస వేతనం అమలు చేయాలని సీఐటీ యు జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హాలియాలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు అనేక వాగ్దా నాలు చేసి నేడు కేసీఆర్ పూర్తిగా విస్మరించారన్నారు. 4 రూపాయలతో నిర్వహన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మెను చార్జీని 15 రూపాయలకు పెంచాలని గుడ్డు ప్రభు త్వమే ఉచితంగా సప్లయ్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పీఎఫ్, ఎఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొదిల వె ంకన్న, ఏజెన్సీ కార్మిక నాయకులు ధనమ్మ, లక్ష్మమ్మ, శో భారాణి, వెంకటమ్మ, లక్ష్మీనర్సమ్మ, వీరమ్మ, లక్ష్మీ, అం తమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అవుతా సైదయ్య

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నిడమనూరు: మండల పరిధిలోని ఊ టుకూరు గ్రామానికి చెందిన మద్దెల జానక మ్మకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రి లీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం గ్రామ స ర్పంచ్ నర్సింగు సత్తెమ్మకృష్ణయ్య పంపిణీ చేశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న జానకమ్మకు మెరుగైన వైద్యం కో సం దరఖాస్తు చేయగా ప్రభుత్వం రూ.16, 500 చెక్కు మంజూరు చేసింది. ఈ కార్యక్ర మంలో నర్సింగు శ్రీను, సైదులు, లింగయ్య, వెంకన్న, నర్సింహ, శ్రీకాంత్, నరేష్, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999
ఆగస్టు 5వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: నేనే రాజు నేనే మంత్రి

ఆంధ్రజ్యోతి
dvk.abn
@gmail.com
5
దేవరకొండ
నల్లగొండ ● సోమవారం 21 ఆగస్టు 2017 **
దేవరకొండ | పీఏ.పల్లి | చింతపల్లి | డిండి | చందంపేట | నేరేడుగొమ్ము | కొండమల్లేపల్లి

చింతపల్లిలో పోలీసుల తనిఖీలు

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని వీటీనగర్‌లో ఆదివారం పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్, కొండమల్లేపల్లి నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను పరిశీలించారు. డ్రైవర్లకు లైసెన్స్‌లు లేకపోవడం, వాహనాలకు ఆర్సీలులేనివారికి జరిమానాలు విధించారు. ఎస్సీ ఆదేశాల మేరకు చింతపల్లి మండలంలో ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేస్తామని ఎస్ఐ ఎం.నాగభూషన్‌రావు తెలిపారు. నిబంధనల ప్రకారం వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీలు కలిగి ఉండాలని అన్నారు. తనిఖీలలో ఏఎస్ఐ ఎండీ జహంగీర్, హెడ్‌కానిస్టేబుల్ పులి వెంకటేశ్వర్లు, సిబ్బంది బద్రి, రాంబాబునాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



గణేష్ మండప నిర్వాహకులు
సూచనలు పాటించాలి
రవికుమార్, డీఎస్పీ

ఆంధ్రజ్యోతి : గణేష్ మండప నిర్వాహకులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

డీఎస్పీ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఇప్పటికే శాంతిసంఘం సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చాం. మండపం నిర్వాహకులు పోలీస్‌శాఖ సలహాలు, సూచనలు పాటించి సహకరించాలి.

ఆంధ్రజ్యోతి : దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఎస్పీ : డివిజన్‌లోని అన్ని మండలాలు, ప్రధానకేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. నిరంతరం పోలీసుల నిఘాను ఏర్పాటు చేశాం. దీంతో దొంగతనాలను చాలావరకు నివారించాం.

ఆంధ్రజ్యోతి : ప్రజలకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?

డీఎస్పీ : అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. ఇళ్లలో నగదు, బంగారం ఉంచకూడదని ప్రజలకు సూచిస్తున్నాం. ఊరికి వెళితే పోలీసులకు సమాచారం అందించాలి.

- దేవరకొండ

వంటగదులు లేక ఇబ్బందులు



పొగలోనే పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థులు

● వారుబయటే మధ్యాహ్నం భోజనం తయారుతో ఇబ్బందులు పడుతున్న సిబ్బంది
● పొగతో విద్యార్థుల అవస్థలు
● పట్టించుకోని అధికారులు

చందంపేట : చందంపేట మండలం చిత్రియాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు వంట గదులు లేకపోవడంతో ఏజెన్సీ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదుల ముందే వంట చేస్తుండడంతో పొగబారిన పడుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతులకు గాను 140 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆరుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. సుమారు నలభై సంవత్సరాల క్రితం పాఠశాలకు ఒక గది, వరండా నిర్మించారు. వరండాలో విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, పాఠశాలకు సంబంధించిన గదిలో సామాగ్రి, బియ్యం భద్రపరుస్తున్నారు. శిథిలావస్థకు చేరిన ఈ పాఠశాలకు వంటగది లేకపోవడం విద్యార్థులు వరండాలో చదువుకునే ప్రదేశంలోనే మధ్యాహ్న భోజనం వడిస్తున్నారు. ఏజెన్సీ సిబ్బంది వరండా ముందు వంట చేస్తుండడంతో వచ్చే పొగతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సమయంలో పొగతోపాటు వచ్చేవేడికి తట్టుకోలేక విద్యార్థులు పాఠశాలకు రావడానికి, పంపించేందుకు తల్లిదండ్రులు జంకుతున్నారు. పాఠశాలకు ఆరేళ్ళక్రితం నూతనంగా నిర్మాణం చేపట్టిన భవనం పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఇక్కడే అవస్థలుపడుతున్నారు. పాఠశాల నూతన భవనాన్ని పూర్తిచేయాలని జిల్లా, మండలస్థాయి అధికారులతోపాటు ప్రజాప్రతినిధులను కోరుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాగా మండలంలోని చిత్రియాలతోపాటు మరికొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

అధికారులు పట్టించుకోవడంలేదు



పాఠశాలకు భవనంలేదు. ఉన్న గది సరిపోవడంలేదు. అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేయాలని, వంట గది మంజూరు చేయాలని కోరుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడంలేదు. జిల్లా అధికారులు నూతన భవనం మంజూరు చేయాలి.

- దూళ్ళ ఎల్లయ్య, ఎస్ఎంసీ చైర్మన్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలి

దేవరకొండ టౌన్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 24న జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి తిరుపరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం దేవరకొండ సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐవైఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్య సౌకర్యాలు, వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని, డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు తోటపల్లి నగేష్, జ్యోతిబసు, మల్లేష్, ఖైలేజ్, వెంకటయ్య, కలకొండ కాంతయ్య, కేశవరెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు



ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : ఈనెల 23న నల్లగొండలో జరిగే తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని తెలంగాణ మాస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటిగోర్ల నాగరాజు అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి సీపీఎం కార్యాలయంలో వ్యవసాయ సంఘాల నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి ఆనంద్, గౌతమ్, పెరికె విజయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్‌గా రాములు

దేవరకొండ : బీజేపీ నియోజకవర్గ కన్వీనర్‌గా చనమోని రాములును నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో రాములుకు నియామక పత్రాన్ని అందజేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డిలకు ఒక ప్రకటనలో రాములు కృతజ్ఞతలు తెలిపారు.



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

కోట మైసమ్మకు ప్రత్యేక పూజలు

డిండి : డిండి మండలకేంద్రంలోని కోటమైసమ్మకు నూతన వస్త్రాలు అలంకరించి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో తుమ్మల వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ పోలం లక్ష్మన్, ఏటి కృష్ణ, రఘుమారెడ్డి, సాయిలు, మహేశ్వరం, ఆనంద్, పోలం కృష్ణయ్య, గెల్వయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.


విద్యావలంటీర్ల
వేతనాలు విడుదల చేయాలి

చందంపేట : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యావలంటీర్లకు వేతనాలు విడుదల చేయాలని సంఘం డివిజన్ అధ్యక్షుడు ఉప్పునూతల కృష్ణయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అధికారులు స్పందించి రెండు నెలల వేతనాలు విడుదల చేయాలని కోరారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

పెద్దఅడిశర్లపల్లి : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దఅడిశర్లపల్లి మండలం వద్దిపట్లలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ జగన్‌లాల్‌నాయక్, బీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తేరా సత్యం రెడ్డిలు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డపల్లి చంద్రారెడ్డి, కార్యదర్శి నర్సింహ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రవికుమార్, మండల యూత్ అధ్యక్షులు కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు అంజనేయులు, నగేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : రాజీవ్‌గాంధీ ఆశయసాధనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని దేవరకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ యూనస్ అన్నారు. దేవరకొండ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముందుగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూనస్ మాట్లాడుతూ దేశప్రధానిగా పేద, బడుగు, బలహీన వర్గాల ఆశయ సాధనకు రాజీవ్ కృషి చేశాడన్నారు. కార్యక్రమంలో చందంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు మన్మథరెడ్డి, న్యాయవాది గౌరి శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమర్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు శ్రీకాంత్, ఎమ్మెల్యే నారాయణ, శాకీర్, సద్దాం, నగేష్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



పెద్దఅడిశర్లపల్లిలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



దేవరకొండలో....

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - నేనేరాజు నేనే మంత్రి
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 15 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంలో సోమవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

ఆంధ్రజ్యోతి

nlgtownoffice
@ gmail.com

5 నల్లగొండ ***

నల్లగొండ ● సోమవారం 21 ఆగస్టు 2017

నల్లగొండ | కనగల్ | తిప్పర్తి | మాడ్గులపల్లి

1న సీపీఎస్ ధర్నాను విజయవంతం చేయాలి

నల్లగొండ కల్చరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎన్.సరళ, ఎం.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు కోరారు. ఆదివారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఎం.సోమయ్య, రత్నయ్య, సత్యనారాయణ, వెంకులు, పి.వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, పద్మావతి, రాజశేఖర్, అశోక్, నరసింహ పాల్గొన్నారు.

కబడ్డీలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

- ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు
- ఫైనల్ విజేత బొట్టుగూడ జట్టు

నల్లగొండ స్పోర్ట్స్: కబడ్డీలో పోటీల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండారు ప్రసాద్ ఆకాక్షించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఛత్రపతి శివాజీ కబడ్డీ స్పో ర్ట్స్ అండ్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి ఉన్నత పాఠశాలల బాలుర కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ముగిశాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి 12 టీములు పాల్గొని ఉదయం లీగ్ కమ్ నాకవుట్ పద్ధతిలో పోటీలు సాగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ జట్ల మధ్య పోటీలు రసవత్తరంగా సాగాయి. ఫైనల్ మ్యాచ్‌లో బొట్టుగూడ, అనుముల జట్ల మధ్య జరిగింది. నువ్వా నేనా అనే రీతిలో తలపడ్డాయి. బొట్టుగూడ 31 పరుగులతో ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుంది. 18 పాయింట్లతో అనుముల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో శాలిగౌరారం, నాలుగో స్థానంలో హాలియా జట్లు నిలిచాయి. అనంతరం విజేత జట్లకు నగదును, షీల్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు తర్ఫీదు ఇ చ్చి నైపుణ్యం గల క్రీడాకారులుగా తయారు చేయటం అభినందనీయమని అన్నారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేయటంలో సుధా బ్యాంక్ మేనేజర్ మిట్టపల్లి సురేష్‌గుప్తా సహకారం అందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు, శ్రీనివాసరావు, భీమార్జున్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు బొమ్మపాల గిరిబాబు, పీఈటీలు దాసు, నాగరాజు, నగేష్, కిశోర్, సత్తి పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలను తిలకిస్తున్న ప్రజలు



పోటీల్లో తలపడుతున్న జట్లు



పూజలు చేస్తున్న చాడ కిషన్ రెడ్డి

ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

- టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ

నల్లగొండ రూరల్: తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మేళ్లదుప్పలపల్లి గ్రామంలో రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు సీఎం కేసీఆర్ అధిక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేందుకు దేవాలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని మహిళలు ఊరేగింపుగా బోనాలు తీసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతల కళమ్మ, ఎంపీటీసీ లలిత రవీందర్, దేవాలయ చైర్మన్ ముత్యాల శంకర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు నర్సింహ, ఐతగోని శంకర్, కంచర్ల శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి: నూకల

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మేళ్లదుప్పలపల్లి గ్రామంలో రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, దేవాలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో పాడి పంటలు, సిరిసంపదలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక సాంబయ్య, మండలాధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్, ముత్యాల శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ లలిత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న నర్సింహారెడ్డి

వైభవంగా ఊరేగింపు

తిప్పర్తి: మండల కేంద్రంలోని తిప్పలమ్మగూడెంలో బాలా త్రిపుర సుందరీదేవి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని అన్ని వీధుల గుండా అమ్మవారి ఊరేగింపు చేపట్టారు. భక్తులు కోలాటాలు, భజనలు వేస్తూ బోనాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. అదే విధంగా గ్రామ దేవతకు బోనాలు సమర్పించి అనంతరం వనవాసాలకు వెళ్లారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, సర్పంచ్ జాకటి మోష, ఎంపీటీసీలు కిన్నెర అంజి, లొడంగి వెంకటేశ్వర్లు, నాయకులు తండు నరసింహగౌడ్, రొట్టెల రమేష్, శ్రీనివాస్, జె.రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపులో పాల్గొన్న టీఆర్ఎస్ నాయకులు

సభను విజయవంతం చేయాలి

రామగిరి: జిల్లా కేంద్రంలో ఈనెల 28న నిర్వహించే సమాచార హక్కు వికాస సమితి ప్రథమ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘ గౌరవాధ్యక్షుడు కాచం సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జడ్పీ ఆవరణలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు తమ సంఘం నిత్యం పనిచేస్తుందన్నారు. అదేవిధంగా సభకు కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులను ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు యర్రమాద కృష్ణారెడ్డి, కన్నెకంటి క్రాంతికుమార్, యాళ్ల చంద్రారెడ్డి, యన్నమల్ల భాస్కర్, కృష్ణమోహన్, కురిమిల్ల ధర్మయ్య, లతీఫ్‌ఖాన్, జయంత్, కొమ్ము యాదగిరి, మేడి నరేష్, బాబూరావు, స్వామి, లింగస్వామి, రాజరత్నం, పురుషోత్తం, శంకర్, ఇఫ్తారి పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు



చెక్కులు అందజేస్తున్న నోముల నర్సింహయ్య

మాడ్గులపల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని టీఆర్ఎస్ సాగర్ నియోజకవర్గ నోముల నర్సింహ్మయ్య అన్నా రు. ఆదివారం మండలంలోని కన్నెకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చే విధంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం రూ.17వేల కోట్లను రుణమాఫీ చేసి న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. యాదవుల కోసం గొర్రెల పంపి ణీ పథకం చేపట్టారని అన్నారు. ప్రతి రైతుకు ఎకరాకు రూ.4వేలు పెట్టుబడి కోసం చేపట్టే ఈ పథకం ప్రపంచంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టలేదని అన్నారు. మాడ్గులపల్లి సమీపంలో వరదకాల్వ ప నులను ప్రభుత్వం చేపట్టి మండలంలోని రైతులకు నీరందిస్తామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన మూడు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగిళ్ల సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రామారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నూకల వెంకట్‌రెడ్డి, గ్రామ అ ధ్యక్షుడు సతీష్, బొల్లం శ్రీనివాస్, నాయకులు కాకునూరి వెంకన్న, జానయ్య, నర్సింహ, వెంకట్‌రెడ్డి, నరేందర్, నాగయ్య, డాకయ్య తదితరులు పాల్గొన్నారు.

23న టీమాస్ ఫోరం సభ

నల్లగొండ కల్చరల్: జిల్లా కేంద్రంలోని చిన వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 23వ తేదీన జరిగే టీ-మాస్ ఫోరం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఫోరం నాయకులు కోరారు. ఆదివారం స్థానిక విద్యాగ్రామర్ స్కూల్‌లో సభ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సోమగాని శంకర్‌గౌడ్, బాదిని నరసింహ గౌడ్, చీర పంకజ్ యాదవ్, సిరిప్రోలు వెంకటపతి, వెంకటనర్సయ్య, నారి అయిలయ్య, వెంకటేశ్వర్లు, బారయ్య, లొడంగి గోవర్ధన్, ఎడ్ల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి: జిల్లా కేంద్రంలోని చినవెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 23వ తేదీన జరిగే తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ-మాస్ ఫోరం) ఆవిర్భావ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు భీమగాని శ్రీనివాస్ గౌడ్, కొమ్ము గిరి, రొట్టెల రమేష్, పుల్లెంల సైదులు, పుల్లెంల యాదయ్య, రమణయ్య, శివ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

టీమాస్ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

వేములపల్లి: ఈ నెల 23న నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న టీమాస్ ఆవిర్భావ సభ పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రెమడాల పరుశురాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాల వారందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి పోరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జడ రాములు యాదవ్, చౌగాని సీతారాములు, అమరారపు తిరుమలేష్, కళ్ల శ్రీను, కొమ్ము వెంకన్న, పగడాల రవి, వేర్పుల వెంకటయ్య, నాగవెల్లి రవీందర్, హరీష్, అప్సర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



సీజనల్ వ్యాధులపై ప్రజా అవగాహన

-కృష్ణకుమారి, డిప్యూటీ డీఎం హెచ్‌వో

ఆంధ్రజ్యోతి : సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపడుతున్నారా..?

డిప్యూటీ డీఎంహెచ్‌వో : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో ఆరోగ్యసిబ్బందికి మౌఖిక ఆదేశాలు జారీచేశాం.

ఆంధ్రజ్యోతి : ఈ సీజన్‌లో ఎలాంటి వ్యాధులు ప్రబలుతాయి?

డిప్యూటీ డీఎంహెచ్‌వో : దోమల వ్యాప్తితో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉంది. వీటి నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తాం.

ఆంధ్రజ్యోతి : ప్రజావగాహనకు ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

డిప్యూటీ డీఎంహెచ్‌వో : గ్రామ, పట్టణ స్థాయిలోని ప్రజాప్రతినిధుల సహకారంతో అవగాహన కార్యక్రమాలు చేపడతాం. పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు, గ్రామ, పట్టణ స్థాయిలో ర్యాలీలు నిర్వహిస్తాం. గతేడాది వ్యాధుల ప్రభావం అధికంగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారిస్తాం.

● మిర్యాలగూడ అర్బన్

ఇందిరమ్మ బిల్లులకు మోక్షం

- నిధుల విడుదలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- నియోజక వర్గంలో 6,953 లబ్ధిదారులకు ఊరట
- తహసీల్దార్లకు పర్యవేక్షణ బాధ్యతలు

మిర్యాలగూడ అర్బన్: ఇందిరమ్మ బిల్లులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన కుటుంబాలకు గృహసదుపాయం కల్పించేందుకు గత ప్రభుత్వం ఇందిమ్మ గృహనిర్మాణ పథకాన్ని పదేళ్లపాటు కొనసాగించింది. దీంతో వేలాది కుటుంబాలకు పథకాన్ని వర్తింపజేసేందుకు అప్పట్లో హౌజింగ్, మండల పరిషత్ అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేశారు. 2013-14 ఆర్థిక సంవత్సరం వరకు మూడు దశల్లో గృహనిర్మాణాలు కొనసాగాయి. తెలంగాణ రాష్ట్రావిర్భావం అనంతరం ఏర్పడ్డ టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాన్ని రద్దుచేయడంతో అసంపూర్తిగా నిర్మాణాలు జరిగిన ఇళ్లకు బిల్లుల గ్రహణం పట్టుకుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల సాకారం కాలేదు. గడిచిన మూడేళ్లుగా ఇందిరమ్మ బిల్లుల కోసం లబ్ధిదారులు నిరీక్షిస్తున్నారు. అసంపూర్తి గృహనిర్మాణాలతో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సీఎం కేసీఆర్ పెండింగ్ బిల్లులను దశలవారీగా విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. మరికొద్ది రోజుల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.

10,849 మంది లబ్ధిదారులకు ఊరట

నియోజకవర్గంలోని మిర్యాలగూడ, దామరచర్ల, వేములపల్లి మండలాల్లో గత ప్రభుత్వ హయాంలో 29,694 కుటుంబాలకు ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాన్ని వర్తింపజేసింది. 18,041 గృహాలకు బిల్లులు మంజూరుకావడంతో నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 11,653 మంది లబ్ధిదారులు గృహనిర్మాణ పనులను వివిధ దశల్లో చేపట్టగా బిల్లులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం పాక్షికంగా విడుదల చేసిన నిధులతో నియోజకవర్గంలో కేవలం 804మంది లబ్ధిదారులకు మాత్రమే పూర్తిస్థాయిలో బిల్లుల చెల్లింపు కాగా మరో 10,849మంది లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వీరందరికి ఊరట దక్కనుంది. అయితే ప్రస్తుతం అర్బన్ ఏరియా, మండలాల్లో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ను కొనసాగించేందుకు తహసీల్దార్లకు ప ర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్‌శాఖ సిబ్బంది సహకారంతో నిలిచిన నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ఏ మేరకు బిల్లు అందాల్సి ఉందో నివేదికను రూ పొందించి ప్రభుత్వానికి పంపించనున్నారు.

> **సొంతింటి కల నెరవేర నుంది**
>
> ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకొని బిల్లుల కోసం ఎదురుచూస్తున్నాం. మూడేళ్లుగా బిల్లురాక తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులిస్తే అప్పులు తీరుతాయి. ఆగిన ఇళ్ల నిర్మాణాలు మళ్లీ మొదలై పేదల సొంతింటి కల నెరవేరుతుంది.
>
> **- కంకనాల ప్రమీల, తాళ్లగడ్డ**



బిల్లుల కొరతతో అసంపూర్తిగా నిలిచిన గృహనిర్మాణాలు

బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

మిర్యాలగూడ టౌన్ : ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని మాదిగ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పరంగి రాము అన్నారు. ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీకి నోచుకోకుండా ఉండటంతో నిరుద్యోగుల సంఖ్య అధికమవుతోందన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం నుంచి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగులు బ్యాక్‌లాగ్ పోస్టులకోసం ఎదురు చూస్తున్నప్పటికీ అవి అందని ద్రాక్షలాగా మారాయన్నారు. అన్ని శాఖలోని బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీకి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు దైద రవి, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ మోహన్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్ధునాయక్, మంగ్తానాయక్, నాగు, గోపి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరంగి సురేష్

పుస్తక పఠనం జీవితాన్ని మారుస్తుంది

గోరటి వెంకన్న

మిర్యాలగూడ : పుస్తక పఠనం జీవితాన్ని మారుస్తుందని కవి గోరటి వెంకన్న అన్నారు. కవి మోహన్‌రుషి రచించిన 'దిమాక్ ఖరాబ్' పుస్తకాన్ని ఆదివారం స్థానిక మేరెడ్డి రాంచంద్రారెడ్డి గ్రంథాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వర్తమాన కవులు, రచయితలు సమాజంలో జరుగుతున్న పరిణామాలు, మార్పులు, చేర్పులపై దృష్టి సారించాలని వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమాజ మార్పునకు పుస్తక పఠనం దోహదపడుతుందన్నారు. మేధావుల జీవిత చరిత్రను గమనిస్తే వారందరూ పుస్తక ప్రియులన్న విషయం తెలుస్తుందన్నారు. పుస్తక పఠనాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు కట్టా శేఖర్‌రెడ్డి, మానవహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారావు, అంబటి సురేంద్రరాజు, కార్టూనిస్ట్ శంకర్, సంగిశెట్టి శ్రీనివాస్, వేనేపల్లి పాండురంగారావు, పున్న కృష్ణమూర్తి, పసునూరి రవీందర్, ప్రభాకర్, సాహితి, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.60, వంకాయ 30, పచ్చిమిర్చి 44, బెండ 24, దొండ 24, దోసకాయ30, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ26, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	జయ జానకి నాయక
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు నేనేమంత్రి

● మిర్యాలగూడ టౌన్

ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా

మిర్యాలగూడ టౌన్ : ఆర్యవైశ్యులకు జనాభా ప్రాతిపదికన రాజకీయ రంగంలో సమ ప్రాధాన్యత కల్పించాలని ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సామాజిక వర్గం నుంచి శాసనసభలో ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధి ఒక్కరే ఉండడంతో ప్రభుత్వ పథకాల్లో వైశ్యులకు సమన్యాయం దక్కడం లేదన్నారు. బీదకుటుంబాలకు చెందిన వధూవరులకు ఆర్థికసహాయం అందించి వివాహవేడుకలు జరిపిస్తున్నామని అన్నారు. వైశ్యుల సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపరిచేందుకు, నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లతో సంక్షేమశాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్రమహిళా అధ్యక్షురాలు మలిపెద్ది మేఘమాల, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దైవాదీనం, కో ఆర్డినేటర్ పబ్బా చంద్రశేఖర్, రాష్ట్రనాయకుడు పారేపల్లి శ్రీనివాస్, ఎల్‌వీ కుమార్, తాళ్లపల్లి రాము, బండారు కొండయ్య, వేణు, రామకృష్ణ పాల్గొన్నారు.

వేములపల్లి: విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకొని ఆర్థికంగా ఎదగాలని విశ్వ బ్రాహ్మణుల సంఘ జిల్లా కన్వీనర్ బోగోజు సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విశ్వ బ్రాహ్మణుల మండల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అన్నభీమోజు నాగార్జునాచారి, అధ్యక్షుడిగా విశ్వనాదుల రత్నచారి, కార్యదర్శిగా నాగార్జున రామాచారి, ఉపాధ్యక్షుడిగా బ్రహ్మచారి, కోశాధికారిగా ఆచారిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జగన్మోహన్ చారి, శంకరాచారి, చంద్రశేఖర్, వెంకటాచారి, ఈశ్వర్, తిరుమల, శ్రీనివాస్, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గుప్తా

ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

మిర్యాలగూడ టౌన్ : శ్రావణమాసం ఆదివారంతో ముగియడంతో పట్టణంలోని పలుకాలనీల ప్రజలు బోనాల పండగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించి వనభోజనాలకు వెళ్లారు. పట్టణంలోని షాబూనగర్‌లో స్థానిక కౌన్సిలర్ గుడిసె జానకమ్మదుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఊరేగింపుగా మహిళలు బయలుదేరారు. నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. వర్షాలు సంవృద్ధికి కురిసి పాడిపంటలతో చల్లగా ఉండమంటూ దేవతామూర్తిని మొక్కుకున్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, 24వ వార్డు కౌన్సిలర్ నామిరెడ్డి దయాకర్‌రెడ్డి, విగ్రహదాత పిట్టల నరేష్, అశోక్, పోషయ్య, విజయ్, సుమన్, యాదగిరి, సురేష్, సైదులు, సుజాత తదితరులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మకు మొక్కుతున్న భక్తులు

ఆర్యవైశ్యులకు సముచిత స్థానానికి కృషి

● మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్: ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా సముచిత స్థానం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వైశ్య సంఘటన్, ఆర్యవైశ్య శ్రావణ మాస వనభోజన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సంఘాల్లో రాజకీయ జోక్యం సంఘాలకే నష్టం కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులు వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నతమైన స్థానాలు పొందాలన్నారు. ఆర్థికంగా ఎదిగిన వారు ఆర్యవైశ్యులలోని పేదవర్గాలకు చేయూతనిచ్చే విధంగా ముందుకెళ్లాలన్నారు. అదేవిధంగా సామాజిక సేవలో ఆర్యవైశ్యుల పాత్ర మరువలేనిదన్నారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేందుకు రాజకీయ అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ ఐక్యత, క్రమశిక్షణ, సేవా దృక్పదంతో ఆర్యవైశ్యులు ముందుకెళ్లాలన్నారు. చిన్న వ్యాపారులను ఆదుకునే విధంగా ఆర్థిక సహాయ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణలో సోదర భావంతో సంబందాలు కలిగిఉండి అభివృద్ధి దిశగా ముందుకెళ్లేందుకు బాటలు వేయాలన్నారు. సమావేశానికి ముందుగా మార్కెట్ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నిజామాబాద్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తతో కలిసి మొక్కలు నాటారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి



సత్యనారాయణను సన్మానిస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలాకు సన్మానం

మిర్యాలగూడ: సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన మాజీ మునిసిపల్ చైర్మన్, సుధాకర్ గ్రూప్ సంస్థల అధినేత మీలా సత్యనారాయణను మంత్రి జగదీష్‌రెడ్డి సన్మానించారు. ఆదివారం మండలంలోని అవంతీపురంలో జరిగిన ఆర్యవైశ్య వనభోజన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా వచ్చిన సత్యనారాయణను ప్రజాప్రతినిధులు ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న మీలా వేలాది మంది ఉద్యోగులు, కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు, వనమహోత్సవ కమిటీ కన్వీనర్ తిరునగరు మారుతీరావు, సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, వ్యవసాయ కమిటీ మాజీచైర్మన్ తిరునగరు గంగాధర్, నాయకులు భోనగిరి భాస్కర్, గార్లపాటి ధనమల్లయ్య, శ్రవణ్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్

రామగిరి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశం గర్వించదగ్గ వ్యక్తి అని విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీటీఎస్‌లో గల దుర్గా శ్రీనివాసకాలనీలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, వారు ఉన్నత విద్యాభ్యాసం చేసేలా ఎంతో ముందుచూపుతో ఆలోచించిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. అంబేద్కర్‌ను కులాల పేరుతో వేరుచేయటం సరికాదని అన్నారు. అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. చదువు ఒక్కటే మనిషిని గొప్పవాడిని చేయలేదని, చదువుతో పాటు సంస్కారం కూడా ముఖ్యమేనని ఆ రోజుల్లోనే చెప్పాడని గుర్తు చేశారు. ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేస్తున్నారంటే ఆ రాజ్యాంగం మీద ఉన్న నమ్మకమే మిటో తెలిసిపోతుందన్నారు.

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ మాట్లాడుతూ బోధించు, సమీకరించు, పోరాడు అని అంబేద్కర్ చెప్పారని అన్నారు. అంతకుముందు కళాకారులు ఆడిపాడిన నృత్యాలు పలువురిని అలరింపజేశాయి. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నరసింహారెడ్డి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ మాలె శరణ్యా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేఖల భద్రాద్రి, నాయకులు జేబీ రాజు, కృష్ణ, చింతమళ్ల సంజీవ, బొర్ర సుధాకర్, ఎంఎన్ భూషి తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో

సీబీసీఎస్ విధానం

● రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.వెంకటయ్య

నల్లగొండ కల్చరల్: విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాన్ని అంది పుచ్చుకునేలా, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్)ను అమలు చేస్తున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.వెంకటయ్య అన్నారు. ఆదివారం ఆ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ధర్మానాయక్ అధ్యక్షతన కౌన్సిలర్ల అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.వెంకటయ్య హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సీబీసీఎస్ విధానం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తకరంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సీబీసీఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విద్యా సంవత్సరం 2017-18 నుంచి డిగ్రీ కోర్సులో చేరే విద్యార్థులు ఈ పద్ధతి కిందనే సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. డిగ్రీ కోర్సులో ప్రవేశానికి ఈ నెల 24వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆవిర్భవించిందని తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు నందకుమార్, కాంతారావు, అంజిరెడ్డి, పున్న అంజయ్య, శంకర్, అనంతరాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ విధానం అమలు

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నడుస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.అలివేలు మంగమ్మ తెలిపారు. ఆదివారం కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సీబీఎస్ విధానం విద్యార్థులకు ఎంతో మేలైనదని అన్నారు. సమావేశంలో కోఆర్డినేటర్ కె.రమాదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అంగన్‌వాడీలు భాగస్వాములు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న భారతి

● రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి

నల్లగొండ కల్చరల్: బంగారు తెలంగాణలో అంగన్‌వాడీలు భాగస్వాములు కావాలని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి అన్నారు. ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం ఆధ్వర్యంలో జరిగిన అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్ల ఆకలిబాధలు తెలుసుకుని వారి వేతనాన్ని రూ.10,500 లకు పెంచారని అన్నారు. మూడేళ్లలో రెండుసార్లు జీతాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలువేరు ప్రభాకర్, నాయకులు అంజయ్య, జూలకంటి మల్లేశ్వరి, పి.నాగమణి, డి.అరుణ, విజయ, పద్మ, అంజలి, బి.పద్మ పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కన్వీనర్లుగా జూలకంటి మహేశ్వరి, పొడిశెట్టి నాగమణి, దాడి అరుణలను ఎన్నుకున్నారు.

జిల్లాలో అథ్లెటిక్స్ క్రీడల అభివృద్ధికి కృషి

● అధ్యక్షుడు కె.నర్సిరెడ్డి

నల్లగొండ స్పోర్ట్స్: జిల్లాలో అథ్లెటిక్స్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తానని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా నూతన అధ్యక్షుడు కె.నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో అసోసియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నల్లగొండలో అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల విషయంలో జిల్లాను రాష్ట్రంలోనే ఉన్నతంగా నిలిపేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. ఇన్‌చార్జి డీవైఎస్‌వో ఎన్.ధనుంజయ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని కలిగించి ఆసక్తి ఉన్న ఆటల్లో రాణించే విధంగా చూడాలని పేర్కొన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి కె.రంగారావు నియమించుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా టి.శంభులింగం, ఉపాధ్యక్షుడు తూము హనుమంతరావు, కార్యదర్శి దీపేందర్‌రెడ్డి, కోశాధికారి ఎన్.రాజశేఖర్‌రెడ్డి, సభ్యులుగా బాబు, వై.రాంబాబు నియమితులయ్యారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మాజీ కార్యదర్శులు టి.కృష్ణారెడ్డి, జె.పుల్లయ్య, ప్రభాకర్‌రెడ్డి, మండలాల బాధ్యులు ధర్మేందర్‌రెడ్డి, ఉస్మాన్, సాజిద్‌అలీ, శ్రీకాంత్‌రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం

మినీ లోకం



మంచి మాట

ఎన్నో కష్టనష్టాలు అనుభవించిన తర్వాత కానీ మనిషికి వినయం.. వివేకం రావు



● సిసిరో

సమాచారం

28లోగా హిందీ పరీక్ష ఫీజు చెల్లించాలి

నల్లగొండ కల్చరల్: హిందీ ప్రచార సభ హైదరాబాద్ వారు సెప్టెంబర్‌లో నిర్వహించే హిందీ విశారద, భూషణ్, విద్వాన్ పరీక్ష ఫీజు ఈ నెల 28వ తేదీలోగా చెల్లించాలని పరీక్షల నిర్వాహకుడు ఎండి యూసుఫుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాల కోసం 9848071995 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఉమ్మడి జిల్లా మహిళా జట్టుకు కాంస్యం

భువనగిరి రూరల్: రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన 51వ తెలంగాణ రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్ షిప్ పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా జట్టు 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించినట్టు జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్‌నారాయణగౌడ్, కృష్ణమూర్తి తెలిపారు. ఈనెల 17 నుంచి 20 వరకు పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా క్రీడాకారులను వారు అభినందించారు.

ఆటా జాతీయ అవార్డుకు పేట వాసి నరేందర్

కలెక్టరేట్ : ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది అవార్డ్ టీచర్స్ అసోసియేషన్(ఆటా) భద్రాచలం వారు అందించే జాతీయ అవార్డుకు సూర్యాపేటకు చెందిన ఉపాధ్యాయుడు ముప్పారపు నరేందర్‌కుమార్ ఎంపికయ్యాడు. ఉత్తమ సామాజిక సేవకుడిగా నరేందర్‌కుమార్ ఎంపికయ్యాడు. చివ్వెంల మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నాడు. అక్టోబర్ 8వ తేదీన భద్రాచలంలో అవార్డును అందించనున్నట్లు ఆటా జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు.

కృష్ణా జలాల కోసం ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి: జూలకంటి




సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి

మిర్యాలగూడ : కృష్ణానదికి ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు తమ ప్రాజెక్టులను నింపుకుంటూ నీటిని వినియోగించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో దిగువన ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒట్టిబోయింది. దామాషా ప్రకారం నీటిని దిగువకు వదిలేలా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు కృష్ణా బోర్డు, కేంద్రంపై ఒత్తిడి తేవాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడేళ్ల కాలంగా ఆయకట్టులో వరి సాగుకు నీరు లేక రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉందన్నారు. సాగర్ ప్రాజెక్టులోకి నీరు రావడమే కష్టంగా మారిందని ఎప్పుడో ఒకసారి అరకొరగా వచ్చే నీటిని కిందకు వదలాలని కృష్ణాబోర్డు ఇటీవల రూపొందించిన ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం సంతకం చేయడం సరికాదన్నారు. కృష్ణా నీటి విషయంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికైన కండ్లు తెరవాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలతో కలిసి కృష్ణాబోర్డు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

కేసీఆర్ అవార్డు ఉత్తమ రైతులకు అవమానం

సీఎం కేసీఆర్‌కు భారత ఆహార, వ్యవసాయ మండలి అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు ప్రకటించడం ఉత్తమ రైతులను అవమానించడమేనని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. కేసీఆర్ పరిపాలనలో వ్యవసాయ రంగం కుంటుపడిందన్నారు. ఆహార ఉత్పత్తులు గణనీయంగా తగ్గాయని రాష్ట్రంలో ప్రతి ఏటా 110లక్షల టన్నుల ఆహార ఉత్పత్తులు జరగాల్సి ఉండగా, 2015-16 ఆర్థిక సంవత్సరంలో 48లక్షలు, 2016-17లో 85లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి జరిగిందన్నారు. రైతుల ఆత్మహత్యల విషయంలో రాష్ట్రం రెండోస్థానంలో ఉన్నందుకా.. కేసీఆర్‌కు అవార్డువచ్చిందని ఎద్దేవా చేశారు. గిట్టుబాటు ధర కోసం రైతులు ధర్నాలకు దిగితే బేడిలు వేయించారని, ప్రాజెక్టుల పేరుతో రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కొన్నారని అన్నారు. స్వామినాథన్‌కమిటీ తెలంగాణకు వచ్చి రైతుల స్థితిగతులను పరిశీలిస్తే అసలు విషయం తెలుస్తుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో వేములపల్లి మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, మహ్మద్‌బిన్ సయ్యద్, ఖమ్మంపాటి శంకర్, రెమడాల పరుశురాములు, గుంటోజు సత్యం తదితరులు పాల్గొన్నారు.



సమ్మతమా.. సమరమా

బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్ల భూసేకరణ సన్నాహాలు

రాయిగిరిలో రేపు ప్రజాభిప్రాయ సేకరణ

నష్టపరిహారం తర్వాత సేకరణ ప్రక్రియ

మూకుమ్మడిగా కాదు.. ముంపు గ్రామాల్లో సమావేశాలకు డిమాండ్

నిర్వాసితులకు అండగా.. ఉద్యమానికి విపక్షాల సన్నద్ధం

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గోదావరి జలాలను మళ్లించడానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపడుతున్న భారీ రిజర్వాయర్ల నిర్మాణానికి టెం డర్ల ప్రక్రియ పూర్తి కావడంతో జిల్లా అధికార యంత్రాగం భూసేకరణకు సన్నాహాలు చేస్తోంది. రెండు రిజర్వాయర్లకు, డిస్ట్రిబ్యూటర్ కాల్వలకు భూసేకరణ కోసం నిర్వాసితులతో ప్రజాభిప్రాయ సేకరణకు ముహూర్తం నిర్ణయించింది. ఈ నెల 22న భువనగిరి మండలం రాయిగిరి సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితులు రిజర్వాయర్ల నిర్మాణానికి సమ్మతిస్తారా.. వ్యతిరేకించి సమరబాట పడతారా? అనే అంశం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో సాగునీటి అ వసరాలు తీర్చే రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణకు సహకరించాలని జి ల్లా అధికారులు ఒక వైపు కోరుతుండగా, తమకు చెల్లించే న్యాయమైన పరిహారం చెల్లింపులపై ప్రభుత్వపరంగా స్పష్టమైన హామీలు ఇచ్చి.. పునరావాస చర్యలు చేపట్టిన తర్వాతనే భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని నిర్వాసితులు కోరుతున్నారు. ఈ మేరకు వారం, పది రోజుల క్రితం ముంపు ప్రభావిత గ్రామాల్లో సర్వేకు వెళ్లిన రెవెన్యూ, ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను కూడా వెనక్కి పంపారు. ఈ నేపథ్యంలో రిజర్వారయర్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై జిల్లావ్యాప్తంగా మూకుమ్మడిగా ఈనెల 22వ తేదీన సేకరించనున్న ప్రజాభిప్రాయ సేకరణ సభపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

-ఆంధ్రజ్యోతి- యాదాద్రి/ భువనగిరి రూరల్

భూములు పోతే బతకలేం...



గ్రామస్థులమంతా పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి బతుకుతున్నాం. ఈ భూములు పోతో ఇక బతుకలేం. రిజర్వాయర్‌తో భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఏమిస్తుందో స్పష్టమైన హామీ ఇవ్వాలి. కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి గ్రామ సభ ఏర్పాటు చేసి మా సమస్యలు, మా డిమాండ్లను ఒప్పుకున్న తర్వాతనే పనులు చేపట్టాలి.

- ఎలుగల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్, గంధమల్ల

నిద్రాహారాలకు దూరమయ్యాం..



బీఎన్ తిమ్మాపూర్‌లోని మా సొంత ఆరు ఎకరాల భూమిని సాగుచేసుకుని బతుకుతున్నాం. బస్వాపూర్ రిజర్వాయర్‌లో మా ఆరు ఎకరాలు మునిగిపోతుందని తెలిసినప్పటి నుంచి ఇంటిల్లిపాది నిద్రకు, అన్నానికి దూరమయ్యాం. పాత డిజైన్ ప్రకారమే రిజర్వాయర్‌ను నిర్మించాలి. మా ఊరిని, మా బతుకులను నీట ముంచే ప్రాజెక్టు మాకు అవసరం లేదు.

- డొంకెన గండమ్మ, మహిళా రైతు, బీఎన్ తిమ్మాపూర్

మా బతుకులు ఆగమే..



మా తాత, తండ్రుల కాలం నుంచి ఊరిలో భూమి టనే నమ్ముకుని బతుకుతున్నాం. మా కుటుంబానికి ఉన్న ఆరు ఎకరాల భూమిని ప్రాజెక్టు కోసం తీసుకుంటారని అంటున్నారు. ఈ భూమి పోతే మా బతుకులు ఆగమే.. సర్కారు ఇచ్చే డబ్బుకు చుట్టుపక్కల ఎకరం, రెండు ఎకరాల భూమి కూడ రాదు. మా పిల్లల భవిష్యత్తు అంధకారమే..

- గుండ్ల గోపాల్, బీఎన్ తిమ్మాపూర్



బీయన్ తిమ్మాపురం గ్రామ వ్యూ

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి ప్రాథమికంగా 1,625 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఈ రిజర్వాయర్ ముంపు ప్రాంతాన్ని కలుపుకుంటే దాదాపు 4 వేల ఎకరాల సేకరణ అవసరమని భావిస్తున్నారు. 9.86 టీఎంసీల సామర్థ్యం ఈ ప్రాజెక్టు కింద గంధమల్ల, ఇందిరానగర్, బీమరిగూడెం, చెక్కలగూడెం గ్రామాలతో పాటు వీరారెడ్డిపల్లిలో పాక్షిక రెవెన్యూ ప్రాంతం ముంపు ప్రభావితమౌతుందని భావిస్తున్నారు. అదే విధంగా ఈ రిజర్వాయర్ల ద్వారా సాగునీ టి సరఫరాకు జిల్లాలోని 11 మండలాల్లో కాల్వలను నిర్మించాల్సి ఉంది. ప్రాజెక్టులోని 15, 16 ప్యాకేజీల కింద కాల్వల నిర్మాణం చేపట్టనున్నారు.

భూసేకరణను వ్యతిరేకిస్తున్న నిర్వాసితులు..

రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రభుత్వ యంత్రాంగం భూసేకరణ ప్రక్రియను ఒక వైపు వేగవంతం చేస్తుండగా, మరో వైపు ముంపు ప్రభావిత గ్రామాల నిర్వాసితులు ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తున్నారు. రిజర్వాయర్ల నిర్మాణంతో తాము గూడు, కూడుకు దూరమౌతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములకు ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వాలని, మెరుగైన పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తమకు చెల్లించే పరిహారం, పునరావాస చర్యలపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని కోరుతున్నారు. రిజర్వాయర్లపై ప్రజాభిప్రాయ సేకరణను భువనగిరి మండలం రాయిగిరిలో ఏర్పాటు చేయడాన్ని నిర్వాసితులు వ్యతిరేకిస్తున్నారు. తమ గ్రామాల్లోనే సమావేశాలు ఏర్పాటు చేసి తమకు జరుగుతున్న అన్యా యాన్ని, నష్టాన్ని గుర్తించాలని కోరుతున్నారు.

నిర్వాసితులకు అండగా..

గంధమల్ల, బస్వాపూర్ భారీ రిజర్వాయర్ల నిర్మాణంలో ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలకు అధికార టీఆర్ఎస్ మినహా ప్రతిపక్ష పార్టీలు అండగా ఉంటున్నాయి. సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఇప్పటికే గంధమల్ల, బస్వాపూర్ గ్రామాలను సందర్శించి అండగా ఉంటామని నిర్వాసితులకు భరోసా ఇచ్చారు. ఆదివారం యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలక్రిష్ణారెడ్డి బస్వాపూర్ గ్రామంలో ముంపు ప్రభావిత గ్రామాల నిర్వాసితులతో సమావేశమయ్యారు. నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయమైన నష్టపరిహారం, మెరుగైన పునరావాసం, గ్రామంలోని వ్యవసాయాధారిత భూమిలేని కుటుంబాలకు, తరతరాలుగా జాగీర్దార్ భూములను సేద్యం చేసుకుంటున్న రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



రిజర్వాయర్‌గా మారనున్న బస్వాపురం చెరువు

రెండు రిజర్వాయర్ల నీటి సామర్థ్యం 21.25 టీఎంసీలు..

రూ.2525 కోట్ల అంచనావ్యయం..

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కింద గోదావరి జలాలను మళ్లించి యాదాద్రి భువనగిరి జిల్లాలో నిల్వ చేయడానికి రెండు భారీ రిజర్వాయర్లను నిర్మించాలని ప్రతిపాదించారు. 21.25 టీఎంసీల నీటి సామర్థ్యంతో రెండు రిజర్వాయర్ల నిర్మాణానికి రూ.2,525 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. 2018 జూన్ నాటిని రిజర్వాయర్ల నిర్మాణాలు పూర్తి చేసి జిల్లాలో 2.50 లక్షల ఎకరాల ఆయకట్టును సాగులోని తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగానే జిల్లాలోని తుర్కపల్లి మండలం గంధమల్ల వద్ద సిద్ధిపేట జిల్లా సరిహద్దున 9.86 టీఎంసీల సామర్థ్యంతో రూ.825 కోట్ల అంచనా వ్యయంతో, భువనగిరి మండలం బస్వాపూర్‌వద్ద 11.39 సామర్థ్యంతో రూ.1700 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు.

అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు 15,16 ప్యాకేజీల కిందజిల్లాలోని 11 మండలాల్లో డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్మించనున్నారు. అయితే ప్రభు త్వం ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలనే ఆదేశాలతో జిల్లా యంత్రాంగం ఈ రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూటరీ పనులకు అవసరమైన భూసేకరణ చేయడానికి సన్నాహాలు ముమ్మరం చేసింది.



రిజర్వాయర్లు.. కాలువకు 13,581 ఎకరాల భూసేకరణ..

దాదాపు ఎనిమిది ఆవాసాల ముంపు

బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్ల నిర్మాణం, పదకొండు మండలాల్లో సాగునీటి కాల్వల తవ్వకాలకు 13,581 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ మేరకు డ్రాఫ్ట్ సర్వే అంచనాలు రూపొందించిన అధికారులు తుది సర్వే చేసి.. నిర్వాసిత విస్తీర్ణ జాబితా రూపొందించాల్సి ఉంది. భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి 3,981.20 ఎకరాల భూమిని సేకరించాలని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. 11.39 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మాణంతో భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్, వడపర్తి, బస్వాపూర్, యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం పరిధిలోని లప్పానాయక్ తండా, తుర్కపల్లి మండలం రుస్తాపురం రెవెన్యూ శివా రు ప్రాంతాలు ముంపునకు గురవవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.


ప్రజాభిప్రాయ సేకరణ జరపాలి...



బస్వాపురం రిజర్వాయర్‌ను పాత డిజైన్ ప్రకారమే 0.8 టీఎంసీల సామర్థ్యంతోనే నిర్మించాలి. ముంపుకు గురవుతున్న బీయన్ తిమ్మాపురం గ్రామంలోనే ప్రజాభిప్రాయ సేకరణ చేపడితే గ్రామస్థుల కష్టనష్టాలు తెలుసుకునే అవకాశం అధికారులకు ఉంటుంది.

- ఎడ్ల సుమీల, సర్పంచ్, బీఎన్ తిమ్మాపూర్..

మెరుగైన పునరావాసం కల్పించాలి..



రిజర్వాయర్ నిర్మాణంతో ఊరంతా మునిగిపోతుంది. ఇళ్లు కోల్పోయిన వారికి మెరుగైన పునరావాసం కల్పించాలి. నిర్వాసితులకు పరిహారం చెల్లించిన తర్వాతే రిజర్వాయర్ నిర్మాణ పనులను ప్రారంభించాలి.


- గండయ్య, బీఎన్ తిమ్మాపూర్

ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి..



గ్రామంలోనే అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి. గ్రామంలో కాకుండా రాయిగిరిలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామంటే మేం ఒప్పుకోం. ప్రజాభిప్రాయ సేకరణ 22న రాయిగిరిలో ఉందని గ్రామంలో దండోరా వేయించాలని మండల రెవెన్యూ అధికారులు చెప్పారు.

-అనుముళ్ల వెంకట్ రెడ్డి, సర్పంచ్, గంధమల్ల




బొజ్జ నింపని.. గణపయ్యలు

ప్రజలు ఎంతో భక్తిభావంతో పూజించే బొజ్జ గణపయ్య తన విగ్రహాలను తయారుచేసే కార్మికుల బొజ్జను నింపడం లేదు. ప్రతి ఏడాది వినాయక నవరాత్రోత్సవాలకు వివిధ డిజైన్లతో పీవోపీ విగ్రహాలను తయారు చేసే వారి పరిస్థితి అధ్వానంగా మారింది. విగ్రహాలు సిద్ధం చేయాలంటే పండుగకు ఆరు నెలల ముందు నుంచే విగ్రహాలను తయారు చేయాల్సి ఉంది.

వీటిని కనీసం 10 నుంచి 20 మంది తయారు చేసి విక్రయిస్తుంటారు. కొన్నేళ్లుగా విగ్రహాలు ఆశించిన స్థాయిలో అమ్ముడు పోనందున కార్మికులకు నష్టాలు వస్తున్నాయి. జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను తయారు చేసే కేంద్రాలు ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన కొన్ని కుటుంబాలు కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరిలలో వినాయక విగ్రహాలు తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు.

- కలెక్టరేట్, సూర్యాపేట



- ఏడాది మొత్తం విగ్రహాల తయారీలోనే..
- ఆశించిన మేర అమ్ముడుపోక నష్టాలు
- ప్రభావం చూపుతున్న బంకమట్టి విగ్రహాల ప్రచారం
- ప్రతి ఏడాది జిల్లాలో 1500 విగ్రహాల తయారీ

జిల్లాలో 1500 విగ్రహాల తయారీ..



ప్రతి ఏడాది వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో సుమారు 1500 పీవోపీ వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. సూర్యాపేటలో 600, తిరుమలగిరిలో 200, కోదాడలో 400, హుజూర్‌నగర్‌లో 300 విగ్రహాలను తయారు చేస్తున్నారు. వీటి తయారీని ప్రతి ఏడాది జనవరి నుంచే ప్రారంభిస్తున్నారు. పండుగకు వారం రోజుల ముందే రంగులు వేస్తుంటారు.

శివారు ప్రాంతాల్లో స్థలాలను అద్దెకు తీసుకుని తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసుకుని కార్మికులు తయారు చేస్తుంటారు. వర్షంలో వినాయక విగ్రహాలు తడిస్తే కరిగిపోయే అవకాశముంది. అందుకే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

నష్టాల బాటలో..

విగ్రహాల తయారీదారరులు కొన్ని నెలలు మాత్రమే ఖాళీగా ఉండి అనంతరం విగ్రహాల తయారీలో తలమునకలవుతారు. ఒక్కో విగ్రహం తయారు చేయడానికి డిజైన్, ఎత్తును బట్టి రూ.2 వేల నుంచి రూ.10 వేలు ఖర్చవుతోంది. కొంతమంది భక్తులు హైదరాబాద్‌లో విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు. స్థానికంగా తక్కువ ధరకు ఇస్తేనే కొనుగోలు చేస్తున్నారు. దీంతో తయారీదారులకు నష్టాలు వస్తున్నాయి.

బంకమట్టి విగ్రహాల ప్రభావం కూడా..

పీవోపీతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతోందని జరగుతున్న ప్రచారం కూడా వీటి అమ్మకాలను దెబ్బతీశాయి. పలువురు బంకమట్టి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. వీటి ప్రభావం పీవోపీ విగ్రహాలపై పడింది.

రసాయన పదార్థాల వాడకం తగ్గించాం..



పీవోపీ వినాయక విగ్రహాల తయారీలో గతంలో కంటే రసాయన పదార్థాల వాడకాన్ని తగ్గించాం. పర్యావరణ పరిరక్షణకు మేమూ కృషి చేస్తున్నాం. పీవోపీ విగ్రహాల తయారీలో జీవనం సాగిస్తున్న మాకు బంకమట్టితో విగ్రహాల తయారీ విధానంపై శిక్షణ ఇప్పించాలి. తయారు చేసిన తర్వాత మట్టి విగ్రహాలు ఎక్కువ రోజులు ఉండవు. వీటిని తయారు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించడంతో పాటు వీటిని కొలుగోలు చేసేటట్లు మాతో ఒప్పందం చేసుకోవాలి.

-వెంకన్న, పీవోపీ విగ్రహాల తయారీదారుడు, సూర్యాపేట



హెల్ప్‌లైన్ 181

● మహిళల రక్షణకు భరోసా ● 24 గంటల సేవలు ● ప్రభుత్వం మరో ముందడుగు

సూర్యాపేటక్రైం: ఒంటరిగా ఉన్నా.. గుంపులో ఉన్నా మహిళలకు వేధింపులు తప్పడం లేదు. అందుకు ఇప్పటికే మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేసి ఆశించిన ఫలితాలు తెచ్చింది. ఇదే బాటలో ప్రభుత్వం హెల్ప్‌లైన్ 181ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా మహిళకు 24 గంటల రక్షణ సేవలు అందుబాటులో ఉంటాయి.

181 హెల్ప్‌లైన్ లక్ష్యం...

ఈ 181 హెల్ప్‌లైన్ కేంద్రం ద్వారా మహిళలు అనేక విధాలుగా లబ్ధి పొందవచ్చు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయవచ్చు. వేధింపులు, దాడులు, గృహహింస, వరకట్న వేధింపులు, ఈవ్‌టీజింగ్, హత్యలు, అత్యాచారాలు, లైంగికవేధింపులు, అక్రమ రవాణా వంటి విషయాల్లో ఈ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చు. ఏ వయసు మహిళలైనా దీని ద్వారా సేవలు పొందవచ్చు. నిరాదరణకు గురైన మహిళలకు తాత్కాలికంగా వసతికల్పించడంతో పాటు కౌన్సెలింగ్ ఇస్తారు.

సంక్షేమ పథకాలకు చేరువ చేయడానికి...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలకు చేరువ చేయడానికి ఈ హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుంది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్ కిట్లు, డబుల్‌బెడ్ రూం ఇళ్లు తదితర పథకాలను పొందడానికి హెల్ప్‌లైన్ కేంద్రం ఉపయోగపడనుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో...

181 హెల్ప్‌లైన్ కేంద్రం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కొనసాగనుంది. అయితే ఇప్పటికే 108 సేవలను జీవీకే- ఈఎంఆర్ఐ సంస్థ విజయవంతంగా నిర్వహిస్తున్నందున దీని నిర్వహణను కూడా ప్రభుత్వం ఈ సంస్థలకే అప్పగించింది. ఇప్పటికే శాంతిభద్రతలకు సంబంధించిన సమస్య ఏర్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించడానికి డయల్ 100 అందుబాటులో ఉంది. ఇక నుంచి 181 హెల్ప్‌లైన్ కేంద్రానికి ఫోన్ చేసినా ఈ సమాచారం సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లనుంది.



జిల్లాలో మహిళలపై వేధింపులు ఇలా...

ఈవ్‌టీజింగ్ ఫిర్యాదుల విషయంలో పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు మహిళలపై జరిగిన దాడులు, వేధింపుల కేసులు ఇలా ఉన్నాయి.

మహిళలకు ఎంతో ఉపయోగకరం...



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 181 హెల్ప్‌లైన్ కేంద్రం మహిళలకు ఎంతో ఉపయోగరం. ఇప్పటికే మహిళ రక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీటీమ్స్ ద్వారా ఈవ్ టీజింగ్ గణనీయంగా తగ్గింది. జిల్లాలో మహిళకు భరోసా కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా స్నేహిత టీమ్స్‌ను ఏర్పాటు చేశాం. సమస్యలతో బాధపడుతూ బయటికి చెప్పుకోలేక ఇళ్లలో మగ్గిపోతున్న ఎంతోమంది అబలలకు 181 హెల్ప్‌లైన్ కేంద్రం ఎంతో సహాయకారి. తమ కోసంప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుసుకుకేందుకు దీని ద్వారా వీలుంది. ఈ హెల్ప్‌లైన్ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.

- జె. పరిమళహననూతన్, ఎస్పీ, సూర్యాపేట జిల్లా

వరకట్న వేధింపుల కేసులు	420
అత్యాచారాలు	27
హత్యలు	09
లైంగిక వేధింపుల కేసులు	03
ఈవ్‌టీజింగ్‌లు	210



ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



మిర్యాలగూడలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

త్రిపురారం: మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మర్ల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు కసిరెడ్డి నరేష్, మండల అధ్యక్షుడు చిలుముల శ్రీను, యూత్ అధ్యక్షుడు అనుముల వెంకట్‌రెడ్డి, నాయకులు పి.బి రవి, నగిరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకన్న, సైదులు, హరీష్, భరత్, నాగయ్య, లచ్చయ్య పాల్గొన్నారు.

హాలియా: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనుముల ఏడుకొండల్, గౌని రాజారమేష్‌యాదవ్, చెరుపల్లి ముత్యాలు, జూపల్లి శ్రీనివాస్, చింతల చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, పోదిల కృష్ణ, మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అన్వర్, మజారుద్దీన్, మల్లీఖార్జున్ రెడ్డి, పోషం శ్రీనివాస్‌గౌడ్; రావుల లింగయ్య, సర్దార్ నాయక్, నసీరుద్దీన్, శివరామయ్య, మస్తాన్‌రావు, తక్కెళ్లపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.



హాలియాలో...

తిరుమలగిరి(సాగర్): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయసాధనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా పాటుపడుతామని సాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి పెంకీసు పాపిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గజ్జెల వెంకన్న, బలరాం, శేఖర్,షేక్ జానీ మియా, లింగయ్య, మండలి ఏడుకొండలు పాల్గొన్నారు.



తిరుమలగిరిసాగర్‌లో..

నాగార్జునసాగర్: సాగర్ హిల్‌కాలనీలో రాజీవ్ గాంధీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దవూర పీఏసీఎస్ చైర్మన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్‌రెడ్డి కేక్ కట్‌చేసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కోశాధికారి నాగరాజు యాదవ్ ఉంగరాల శ్రీను, ఎం. శంకర్, సంతోష్‌కుమార్, లక్ష్మయ్య, రామకృష్ణరెడ్డి, యశ్వంత్, యాదగిరి, గౌస్, చరణ్, సంతోష్, వెంకట్, తహేర్, ఖాసీం, నిఖిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం రాజీవ్‌భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.ఏ సలీమ్ మాట్లాడుతూ దేశంలో యువత అధికంగా ఉందని, ఆయన చూపిన బాటలో యువత పయనించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పట్టణ శివారులోని అనాథాశ్రమంలో చిన్నారులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కెతావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ కరీం భాయ్, టీపీసీసీ సభ్యుడు స్కైలాబ్ నాయక్, నర్సింగ్ వెంకటేశ్వర్లు, చిరుమర్రి కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అరీఫ్, మెరుగు శ్రీనివాస్, మురళీ, సిద్దునాయక్ పాల్గొన్నారు.



త్రిపురారంలో...

వేములపల్లి: మాజీ ప్రధాని, జీవన్‌దత్త నేత రాజీవ్ గాంధీ 73వ జయంతిని ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పుట్టల గురువయ్య, బాల కృష్ణ, హరీష్, చరణ్, సన్ని, శివ, హరి పాల్గొన్నారు.



నాగార్జునసాగర్‌లో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కృష్ణయ్యకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ నాయకులు

కృష్ణయ్యను కలిసిన

దేవరకొండ బీసీ నేతలు

దేవరకొండ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యను ఆదివారం హైదరాబాద్‌లో కలిసి బీసీ సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సరికొండ జనార్ధన్‌రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణయ్యను కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శి రేవెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు ఎన్.ఎన్.చారి, నేతాళ్ళ వెంకటేష్, ఏలే యాదయ్య తదితరులు ఉన్నారు.



దత్తాత్రేయను సన్మానిస్తున్న ఉద్యోగులు

దత్తాత్రేయను కలిసిన తపాల ఉద్యోగులు

దేవరకొండ: తమ సమస్యలను పరిష్కరించాలని దేవరకొండకు చెందిన తపాల ఉద్యోగ సంఘం నాయకులు ఆదివారం కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయను కలిసి వినతిపత్రం అందజేశారు. ఐదు రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రంలో కోరినట్లు తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, దేవరకొండ డివిజన్ కార్యదర్శి లోకసాని దామోదర్ రెడ్డి, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనర్సింహా, రామస్వామి, ధన్‌సింగ్, శ్రీనివాస్, సత్యనారాయణలు ఉన్నారు.

వనవనహోత్సవ కార్యక్రమానికి తరలిన ఆర్యవైశ్యులు



హాలియాలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

హాలియా: మిర్యాలగూడలో ఆదివారం నిర్వహించిన ఆర్యవైశ్య వనమహోత్సవ కార్యక్రమానికి హాలియా నుంచి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ నుంచి 75 కార్లు, 10 బస్సుల్లో ర్యాలీగా వచ్చి స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన సెంటర్‌లో అనుముల మండల అధ్యక్షుడు మిట్టపల్లి వాసులు, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, ఆర్యవైశ్య నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరలివెళ్లిన వారిలో తేలపోలు శేఖర్, పాంపాటి శ్రీనివాస్, బురుగు యాదయ్య, వెంపటి శ్రీనివాస్, చీదళ్ల లింగయ్య, చిట్టిపోలు కరుణాసాగర్, వెంకటేశ్వర్లు, వూరే వేణు, కుక్కడపు రమేష్, వీరమళ్ల శ్రీనివాస్, అశోక్, సుబ్బారావు, సముద్రాల దామోదర్, శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, బచ్చు వెంకన్న, వెంకటయ్య, శేఖర్, రాంబాబు, గణేష్, మంచుకొండ శ్రీను, విడియాల శ్రీను తదితరులు ఉన్నారు.

నిడమనూరు: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన వన భోజనం కార్యక్రమానికి మండల ఆర్యవైశ్యులు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు అట్టెం రవి, పాంపాటి శ్రీనివాసులు, ఓరుగంటి కృష్ణమూర్తి, శింగిరికొండ కిషన్, పాంపాటి యాదయ్య, మదన్‌మోహన్, బెలిదె అశోక్, మంచికంటి శాంతికుమార్, వీరమళ్ల హనుమంతు, సురెందర్, వెంకన్న, సుబ్బారావు, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



నిడమనూరులో వన భోజనాలకు వెళ్తున్న ఆర్యవైశ్యులు

గ్రంథాలయ ఏర్పాటుకు ఎన్ఆర్ఐ ఆర్థిక సాయం

తిరుమలగిరి(సాగర్): మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు ఎన్ఆర్ఐ పుట్లూరి సూర్యప్రకాష్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వ హించిన కార్యక్రమంలో సూర్యప్రకాష్‌రెడ్డి 20వేల రూపాయలు విలువ చేసే పు స్తకాలు, బీరువాలు, టేబుళ్లు, కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చవ్వా నాసర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నోవా, మధు, పార్వ తమ్మ, కళ్యాణి, చంద్రకళ, శశీధర్‌రెడ్డి తదితరులున్నారు.

ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

● టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ

నల్లగొండ రూరల్: తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మేళ్లదుప్పలపల్లి గ్రామంలో రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతి ష్ఠ, దేవాలయం ప్రా రంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్రంలో దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు సీఎం కేసీఆర్ అధిక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేందుకు దేవాలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని మహిళలు ఊరేగింపుగా బోనాలు తీసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతల కళమ్మ, ఎంపీటీసీ లలిత రవీందర్, దేవాలయ చైర్మన్ ముత్యాల శం కర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు నర్సింహ, శంకర్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లింగానాయక్

డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలి: ఏఐవైఎఫ్

మిర్యాలగూడ అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసేందుకు ప్రభుత్వం వెంటనే డీఎస్పీ ప్రకటించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ లింగానాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా జరిగిన డివిజన్‌స్థాయి సమావేశానికి ఆయన హజరై మాట్లాడుతూ డీఎస్సీని ప్రకటించడంలో ప్రభుత్వం కాలయాన చేయడంతో నిరుద్యోగ యువత మానసికంగా ఇబ్బంది పడుతుందన్నారు. మూడేళ్లుగా విద్యాశాఖ మంత్రితో పూటకో మాట పలికిస్తూ నిరుద్యోగులను ఊరడిస్తున్నారు. నోటిఫికేషన్ జారీచేసి ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి ప్రజావైద్యాన్ని బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో డివిజన్ నాయకుడు దేవరకొండ చంద్రమౌలి, లింగం, రవినాయక్, నాగేశ్వరరావు, రాజు, రాంనారాయణ, హతీరాంనాయక్, రాము, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 24న

బ్రహ్మాండమైన విడుదల



సంధ్య

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య

35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00	SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30	కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR మాదాపూర్ - 1.40,10.40
PVR బంజారాహిల్స్ - 10.50,4.10
PVR పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
- వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట
11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్
11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్
11.15,6.15 PM
షా - హెచ్ఎంటి చింతల్
2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్
11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా
11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి
11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్
11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్
11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్
11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి
11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం
11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర
11.00,2.00,6.00,9.00



దర్శన క్యూలైన్లలో భక్తుల రద్దీ



స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

యాదాద్రికి పోటెత్తిన భక్తులు

- కిక్కిరిసిన దర్శన క్యూలైన్లు...
- సందడిగా ఆలయ మండపాలు.. తిరువీధులు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధి ఆదివారం యాత్రికులతో పోటెత్తింది. మొక్కు తలనీలాల సమర్పణ.. ఆర్జిత సేవలు..వ్రత పూజలు.. దర్శనాలతో క్షేత్రం భక్తజన సంద్రాన్ని తలపించింది. శ్రావణ మాసం ముగుస్తుండడం, వారాంతం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఇష్టదేవుడి దర్శనాల కోసం క్షేత్ర సందర్శనకు తరలివచ్చారు. దీంతో ఆలయం, ఆలయ తిరువీధులు, దర్శన క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. స్వామి ధర్మదర్శనాలలో సుమారు 4 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఆర్జిత సేవోత్సవాల్లో పాల్గొనడంతో ఆలయ మండపాలలో సందడి వాతావరణం నెలకొంది. స్వామి నిత్యకల్యాణోత్సవంలో 114 మంది భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. రద్దీ దృష్ట్యా వాహనాలను కొండకింద తులసీకాటేజ్ ప్రాంతంలో పార్కింగ్ చేసి ఆర్టీసీ బస్సులో కొండపైకి చేరుకున్నారు. అదే విధంగా స్వామిని ఆదివారం ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ రవీందర్‌రావు, ఏసీపీ సాదు మోహన్‌రెడ్డి వేర్వేరుగా దర్శించకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వారికి అర్చకులు ఆలయ మండపంలో ఆశీర్వచనం నిర్వహించారు.

పాతగుట్ట ఆలయంలో...

అనుబంధ పాతగుట్ట ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ప్రధానాలయం పునర్నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో పాతగుట్ట ఆలయాన్ని సందర్శించిన భక్తులు కొండపైన పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వయంభువులను కొలుస్తూ ఆర్జిత సేవోత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయంలో నిజాభిషేకం, నిత్యార్చనలు, కల్యాణోత్సవ పర్వాలు ఆగమ శాస్త్రరీతిలో వైభవంగా జరిగాయి.

లక్ష్మీనృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్యారాధనలు...

పంచనారసింహుడు యాదాద్రి లక్ష్మీనృసింహుడికి ఆదివారం నిత్యారాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. వేకువజామున స్వామికి సుప్రభాతం, బిందెతీర్థంతో పూజలు చేపట్టి బాలాలయంలోని కవచమూర్తులకు హారతి నివేదనలు చేశారు. మండపంలో ఉత్సవమూర్తులను అభిషేకించి తులసీ దళాలతో అర్చించారు. అనంతరం సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు ఆగమ శాస్త్ర రీతిలో కొనసాగాయి. వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు, శివాలయంలో పరమేశ్వరుడికి నిత్యారాధనలు స్మార్త సంప్రదాయ పద్ధతిలో జరిగాయి.

నిత్య ఆదాయం రూ. 26.34 లక్షలు

స్వామికి ఆదివారం భక్తుల నుంచి 26లక్షల 34వేల 314 రూపాయల ఆదాయం సమకూరింది. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.2,19,140, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.5,86,650, వ్రతపూజల ద్వారా రూ.2,42,000, కళ్యాణ కట్ట ద్వారా రూ.80,000, గదుల విచారణ ద్వారా రూ.1,14,670, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.10,64,565, శాశ్వత పూజల ద్వారా రూ.8,232 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తెలంగాణకు తలమానికంగా యాదాద్రిక్షేత్రం

- మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి



సుధాకర్‌రెడ్డికి ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

ఆలయ పునర్నిర్మాణం తర్వాత యాదాద్రి క్షేత్రం తెలంగాణకు తలమానికంగా నిలుస్తుందని ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన బాలాలయంలోని కవచమూర్తుల చెంత సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన కొండపైన ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని స్థపతి ఆనందాచారి వేలు, ఆర్కిటెక్ ఆనందసాయి వివరించారు. వచ్చే బ్రహ్మోత్సవాలలోపు భక్తులకు ప్రధానాలయంలో స్వయంభువుల దర్శనాలు ఉంటాయని ఆకాంక్షిస్తున్నాని చెప్పారు.

యాదాద్రి అభివృద్ధి హర్షనీయం : ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి



ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

యాదాద్రిక్షేత్రాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతున్న సీఎం కేసీఆర్ కృషి హర్షణీయమని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన యాదాద్రి క్షేత్రాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన నిత్యకల్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆయన ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యాదాద్రి ప్రపంచ ఆధ్మాత్మిక కేంద్రంగా నిలుస్తుందన్నారు. అలాగే భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా యాదాద్రి చుట్టూ నాలుగు లైన్ల రహదారులు నిర్మించడం అభినందనీయమన్నారు.

స్వామి సేవలో వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పార్థసారథి



పార్థసారథిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి పార్థసారథి దర్శించుకున్నారు. ఆయన బాలాలయంలో ప్రతిష్ఠా అలంకార మూర్తుల వద్ద పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు ఆయనకు స్వామి ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు రాజన్‌బాబు, మల్లేశ్. సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన వైటీడీఏ సాంకేతిక కమిటీ బృందం



హరిత కాటేజ్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతిని వైటీడీఏ సాంకేతిక కమిటీ బృందం ఆదివారం పరిశీలించింది. బృందం సభ్యులు ప్రధానాలయం, ముఖమండపం, ఆలయ రాజగోపురాలు, రక్షణగోడ, ఆలయ ప్రాకారాలు జరుగుతున్న ప్రాంతాల్లో కలియదిరిగి పనులను పరిశీలించారు. పనులు వేగిరం కావాలని నిర్మాణ సంస్థల ప్రతినిధులకు, శిల్పి కాంట్రాక్టుదారులకు సూచించారు. అనంతరం కొండపైన హరిత కాటేజ్‌లో ఆర్కిటెక్ట్‌లు, స్థపతులు, శిల్పి కాంట్రాక్టర్‌లు, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానాలయ విమానగోపురం నిర్మాణంపై ప్రధానంగా చర్చించి, మరో వారం రోజుల్లో ఆలయ విమాన గోపురం నిర్మాణ పనులకు శ్రీకారం చేట్టేందుకు సన్నాహాలు చేపడుతున్నట్టు తెలిసింది. సమీక్షలో ఈఎన్‌సీ రవీందర్‌రావు, సాంకేతిక కమిటీ సభ్యులు బాబూరావు, శ్రీలక్ష్మి, ఆర్కిటెక్ట్‌లు ఆనంద్‌సాయి, మధు, లక్ష్మీనారాయణ, వెంకట్, స్థపతి ఆనందాచారి వేలు, ఆర్ అండ్ బీ ఎస్‌ఈ బాలస్వామి, ఈఈ వసంత్‌నాయక్, డీఈలు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

దళితులపై దాడులను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి



కలెక్టర్‌తో మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాములు

రామగిరి: దళితులపై దాడులను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఐక్య దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సభలో ఆయన మాట్లాడారు. మారుతున్న ప్రస్తుత సమాజంలో దళితులపై దాడులు బాధాకరమన్నారు. సమస్యల పరిష్కారం కోసం దళితులు ఏక తాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు. దళితుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అవి వారికి అందేలా కృషి చేయాలన్నారు. సిరిసిల్ల జిల్లా నేరేళ్లలో జరిగిన ఘటనలో బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ రాగా, అక్కడి ఎస్‌ఐని సస్పెండ్ చేసినట్టు చెప్పారు. బాకి పాపయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, ఓరుగంటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక సాంబయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు తీగల రత్నం, మాల మహానాడు నాయకుడు గోలి ఏడుకొండలు, నాయకులు చింతా ముత్యాల్‌రావు, మేడి శంకర్, పోలె శంకర్, బకరం శ్రీనివాస్, నరేందర్, యాదయ్య పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష

జిల్లా కేంద్రానికి వచ్చిన ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యుడు రాములుకు కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఆర్డీవో వెంకటాచారి స్వాగతం పలికారు. అనంతరం వారితో రాములు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కేసులు, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్ రూం ఇళ్ల విషయాలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులు త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా డీఎస్పీని నియమించాలని వారికి ఆయన సూచించారు.



రాములుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

- కలెక్టర్ సైక్లింగ్



నల్లగొండ స్పోర్ట్స్: కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తైక్వాండో క్రీడాకారులతో కలిసి ఆదివారం ఉదయం సైక్లింగ్ చేశారు. కలెక్టర్ బంగ్లా నుంచి కూతురు, కుమారుడు, మరికొందరు క్రీడాకారులతో కలిసి సైక్లింగ్ చేస్తూ మేకల అభినవ్ స్టేడియం వరకు వెళ్లి అక్కడి నుంచి తిరిగి కలెక్టర్ బంగ్లాకు చేరుకున్నారు. సైక్లింగ్‌లో కలెక్టర్ సరదాగా పాల్గొనడంతో క్రీడాకారులు హుషారుగా రేస్‌లో పాల్గొన్నారు. ప్రతి ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ విద్యార్థులతో గడుపుతున్నారు.